కోప్రాన్ పెద్దసైజు	రు. 2-2-0
కోప్రాన్ మీడియంసైజు	రు. 1-2-0
టెండర్ గం	రు. 1-2-0
కోప్రాన్ తెలుపు	రు. 1-2-0

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ స్ట్రీట్,
మద్రాసు.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 24-11-1944 No 192

భారతీయ స్వాతంత్ర్యానికి అవరోధం ఏమిటి?

ఓసిల్ దీవిలో తీవ్రపోరాటం

బుడాపెస్ట్ యుద్ధంలో కొత్త శత్రుసేనలు

జర్మనీ కొత్తలోహము

బ్రిటిషు ఇంజనీర్లకు దాని తంతు తెలియలేదు

లండను, నవంబరు 22: అతి గట్టిది, బరువులేనిది అయిన లోహమును ఒక దానిని జర్మనులు కనిపెట్టి ఉపయోగించుచున్నారు. దానిని ఎలా తయారు చేశారనేది ఇంతవరకు బ్రిటిషు ఇంజనీర్లకు అంతు చిక్కలేదు. ఆక్రమిత రాజ్యాలలో నాణెములను తయారు చేయడానికి ఉపయోగించారు గాని, రెక్కలబాంబులు, విమాన నిర్మాణమునకు ఎదుకు ఉపయోగించలేదనేది కూడ బోధపడటములేదు. దానితో తయారుచేసిన నాణెం పక్షి ఈకంత తేలికగా ఉంటుంది. ఒక ఇంజనీరు అలాంటి నాణెమును తీసికొనివచ్చి ఆకురాయితో అంచున గాటుచేద్దామని ప్రయత్నించితే సాధ్యపడలేదు. చివరికి వజ్రముతో కోస్తే కాస్త గంటుపడినది దానికి ఏలోహము సంపుటితో చేశారో అర్థము కావడములేదు. యుద్ధానంతర వ్యాపారానికి వీలైతే మూడో ప్రపంచయుద్ధాన్ని లేవతీయడానికి జర్మనీకి వీలుగా ఉంటుంది కాబట్టి మిత్రరాజ్యాలు ఈలోహ రహస్యమును, ఇలాంటివే తదితరమైనవాటి రహస్యములను జర్మనీ తమకు తెలియజేసేటట్లుగా చూడవలెనని ఒక బ్రిటిషు శాస్త్రజ్ఞుని అభిప్రాయము, అని ఎంపైర్ న్యూస్ పత్రికకు ఒక ప్రత్యేక విలేఖరి వ్రాసెను.

నావలు, ఫిరంగిగుండ్లు సప్లయి తక్కువగా ఉంది

ప్రెసిడెంటు రూజువెల్టు హెచ్చరిక

వాషింగటను, నవంబరు 21: ప్రెసిడెంటు రూజువెల్టు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యిలా అన్నారు: ఫిరంగిగుండ్ల సప్లయి కొరతగాఉంది. వాటిని సప్లయిచేయడం విషయంలో అశలంబించుచున్న చేమనింగు పద్ధతి చాలా ప్రమాదకరంగాఉంది. ఫిరంగిగుండ్ల సప్లయి కొరతగా ఉండటం వల్లనే యుద్ధరంగాలలో మన సైనికుల ప్రాణాలు ఆహుతి కావలసివస్తోంది మనవారికి సమృద్ధిగా ఫిరంగిగుండ్లు పంపడం లేదు. నావలన్నూ ఫిరంగిగుండ్లన్నూ చాలా అత్యంతావశ్యకములై ఉన్నాయి. వాటినే ఎక్కువగా ఎడతెగకుండా ఉత్పత్తి చెయ్యాలి. యుద్ధానంతరం యీ ఉత్పత్తికర్మాగారాలలో పనిచేసే వాళ్లకు పనులఉండవనే భయంతో చాలామంది యీ ఉత్పత్తి కార్ఖానాలలో పనిచేయడలు కున్నారు. అందువల్లనే ఉత్పత్తికి లోటు వచ్చి యీ చిక్కు ఏర్పడింది.

లండన్, నవంబర్ 22: ఓసెల్ దీవి పోరాటంలో సోవియట్ సేనలు జర్మన్ రక్షణశ్రేణిలో గండికొట్టి ముందుకు సాగినట్లు నేటి సోవియట్ ప్రకటన తెలుపుచున్నది రీగా రేవుపట్టణానికి ముఖద్వారంగావున్న ఈ దీవికొరకు కొన్నివారాలుగా తీవ్రయుద్ధం సాగుచూవుంది.

హంగరీలో రష్యన్ సేనలు రైలుమార్గములపై రమపట్టుగట్టి పరచుకొని ముందుకు సాగుచున్నవి. ఇరులోకు 8 మైళ్ల దాపుకు చేరినవి రష్యన్ దళాలు. ఎగర్, మిస్కోల్జ్ పట్టణాలను దక్కించుకోడానికి జర్మన్లు, హంగేరియన్లు తమ సర్వస్వాన్నీ ఒడ్డి పోరాడుచున్నారు. ఈ పట్టణాలు రష్యన్ల అధీనమైతే జెక్ సరిహద్దులోని కురకడానికి ముంచి అవకాశం ఏర్పడుతుంది.

హంగరీ రాజధానికొరకు జరగుచున్న యుద్ధం తీవ్రతర మౌతోంది. బుడాపెస్ట్ లోని భరనా లన్నింటినీ జర్మన్ లు ధూమట్టం చేసివారు. వీధులలో ఇసుకబస్తాలతో అవరోధాలను నిర్మించి స్వరక్షణకు పూనుకుంటున్నారు శత్రుసేనలను రష్యన్ సేనలు క్రమంగా బుడాపెస్ట్ వైపుకు నెట్టుకుపోతున్నాయి రహదారులు బురదమయంగా వున్నా మార్షల్ మాలినవిస్కీ జర్మన్లు ఎన్నడు ఊహించట్టి ప్రాంతాల్లో ఎదురుదాడులను సాగిస్తున్నారు.

ఉత్తరాన ఓసెల్ దీవి పోరాటం ప్రచండంగా సాగిపోతోంది. ఉత్తర జర్మనీపై రష్యన్లు ప్రారంభించు పెద్దత్తు దాడికిది ఉపక్రమణిక. ఈలోపుగా తూర్పు ప్రష్యా రహదారులపై సోవియట్ సేనలు సరంతర ఆయుధప్రయోగము గావించి శత్రువైరిక స్వీకరణయత్నాన్ని విఫలమొనర్చుచున్నవి.

బుడాపెస్ట్ యుద్ధంలోకి కొత్తగా రొమేరియన్ దళాలు పంపబడినాయి. జర్మన్ యస్. ఎస్. దళాలతో కలసి పనిచేస్తున్నాయి.

రష్యా - జర్మనీ రణరంగం రెండు కొనలనా రష్యన్లు జర్మనీద్వారాలపై ప్రచండమైన దెబ్బతీస్తున్నారు. ఆగ్నేయ యూరప్ లోని జర్మను కేంద్రములపై పరిశమలకు ఉపద్రవం హెచ్చిందని రెడ్ స్టార్ పత్రిక వ్రాసింది. అంతేగాక సోవియటు పురోగమనంవల్ల జర్మనీ ఆహారార్థితి విషమించింది.

హంగరీలో మిస్కోల్జుకు తూర్పున 30 మైళ్ల దూరంలో వున్న టోకెసు జర్మనులు ఖాళీ చేసినట్లు జర్మను సైనిక వ్యాఖ్యాత ఎడ్మండ్ వాన్ హామర్ లెయిబేస్తున్నాడు.

దక్షిణ హంగరీలో అపటిన్, చాటి నాలపద్ద తమ రంగాన్ని విస్తరింప చేసుకోటానికి సోవియటు ప్రయత్నాలు విఫలమైనవనీ, బుడాపెస్టు మాట్రాలమధ్య సోవియటు తిరుగుదాడులన్నీ జయప్రదంగా ప్రతిఘటింపబడినవనీ జర్మను అధికారప్రకటన తెల్పుచున్నది.

అమెరికన్ రేడియోలో చర్చ

"భారతీయులనమ్మితే ప్రమాదమని బ్రిటిష్ వారు భయపడుచున్నారు"

సామ్యవాద నాయకుడు నార్మన్ థామస్ అభిప్రాయం

వాషింగటను, నవంబరు 22: అమెరికా సంయుక్త రాష్ట్రములం దంతటను వినిపించేటట్లుగా అమెకను రేడియోలో నేటిరాత్రి "భారతీయ స్వాతంత్ర్యమునకు అవరోధ మేమిటి" అనే విషయమై పండిత చర్చ యొకటి జరుపబడెను. ఈ చర్చలో యీ క్రింది ప్రముఖులు పాల్గొన్నారు అమెరికాలోని బ్రిటిషు రాయబారికి భారతదేశవ్యవహారాల సలహాదారునూ (2) ఆర్థిక వేత్తయునూ భారతదేశ వర్తక విషయములలో అమెరికాలో సలహాదారుడు సర్ ఫ్రెడరిక్ పకల్ గారునూ (3) ఓరియంటు ప్రెస్ ఆఫ్ ఇండియా తాలూకు అమెరికను విలేఖరియగు యస్. యం. అహమ్మదు గారునూ (4) అమెరికా సం॥ రాష్ట్రాలలోని సోషలిస్టు నాయకుడగు నార్మను థామసుగారును (5) అమెరికను పార్లమెంటు సభ్యుడును న్యూయార్కు నగరవాసియునగు ఎమాన్యుయలు సెల్లరు గారును యీ పండిత చర్చలో పాల్గొన్నారు. ఎవరికి తోచినరీతిగా వారు విషయమును విమర్శిస్తూ రేడియోలో ప్రసంగించారు.

అహమ్మదుగారు యీ క్రిందిరీతిగా ప్రసంగించారు:—

భారతదేశంలోని హిందువులు మహమ్మదీయుల యెడలను యితర అల్ప సంఖ్యాక సంఘముల యెడలను నిరాదరణ భావమును ద్వేషమును చూపిస్తూ ఉండేటంత కాలం భారత జాతి భిన్నమై పరాధీనమై ఉండవలసినదే. బ్రిటిషువారికి భారతదేశం నుంచి వసూలు కావలసిన ఋణముల తాలూకు పైకం యావత్తూ వసూలైనది. ఇప్పుడు ఇంగ్లాండు దేశమే భారతదేశానికి చాలా మొత్తము బాకీపడియున్నది. ఇప్పుడు బ్రిటిషువారి వద్దనుంచి బాకీ వసూలు చేసికోవలసిన స్థితిలో భారతదేశం ఉంది. కనుక, భారతదేశానికి స్వాతంత్ర్యం యివ్వడం విషయములో బ్రిటిషువారికి తాత్పర్యం ఉండదు. కనుక, హిందూ సంఘములోని బ్రాహ్మణులను ఇతర అగ్రవర్ణములవారును బ్రిటిషువారి తోడ్పాటుతో స్వగృహరిస్తూ భారతదేశానికి అంకితం స్వాతంత్ర్యం లభించకుండా చేస్తున్నారు.

నార్మనుథామసుగారి లిలా వాదించారు:-

భారతదేశంలో అనేక రాజకీయపక్షములవారు ఉన్నప్పటికీ, ఈ పార్టీలవారందరూ కోరేది దేశస్వాతంత్ర్యమే. భారతీయులను బ్రిటిషువారు నమ్మడం లేదు. వాళ్లను నమ్మితే తమకు ప్రమాదమని బ్రిటిషువారు భయపడుతున్నారు. బర్మా మీదకు దండయాత్ర సాగించుటకు కోట్లకొలది భారతీయులను సైన్యంలో చేర్చలేకపోవడమే ఇందుకు తార్కాణం.

సెల్లరుగారు ఇలా వాదించారు:— బ్రిటిషు సింహంతోక మెలియబెట్టి- దాని మీసాలు పట్టుకొని లాగడం కష్టమైనపని కాదని నాకు తెలుసు. దానిని ఎట్లాగైనా సాధించి మచ్చికచేయవచ్చు. కాని, భారతదేశాన్ని తన బానిసరాజ్యంగా అణగద్రొక్కి ఉంచడం బ్రిటిషు పరాక్రమమిదంతకు కళంకంగా ఉంది. ఆంగ్లేయులు స్వదేశమైన ఇంగ్లాండులో సోషలిజం యెక్కువగా అవలంబిస్తూ, యితర దేశాలలో ఇంపీరియలిజం (సామ్యవాదం) యెక్కువగా అనుసరిస్తున్నారు.

పకల్ గారి వాదన ఏమిటనగా: భారతదేశ పరిపాలనా వ్యవహారములను భారతీయులకే ఒప్పగించుటకు బ్రిటను ప్రమాణపూర్తిగా ఒడంబడియున్నది. ఈ ఏర్పాటు యెంత త్వరలో సాధ్య మవునో అంత త్వరలో చేయుటకు సమ్మతించియున్నది. కాని, అన్నిటికంటె ముఖ్యంగా యీ సంగ్రామంలో విజయమును సాధించాలి కదా!

విజయలక్ష్మీ పండిట్ అమెరికా ప్రయాణం

బొంబయి, నవంబరు 22: విజయలక్ష్మీ పండిట్ గారు తమ కుమార్తె కుమారి నయన్తారతో అమెరికాకు వెళుతూ నేడు అటహాబాదు నుంచి ఇటుకు వచ్చిరి. (పి ప్రె)

స్టాలిను, రూజువెల్టు, చర్చిలు సమావేశం

కాలహరణ కారణం: రూజువెల్టు సమాధానం

వాషింగటను, నవంబరు 21: రూజువెల్టు, చర్చిలు, స్టాలినుగార్ల సమావేశం జరుగుటకు ఎక్కువ కాలయాపన జరుగుచున్నదెందు చేతనని ప్రెసిడెంటు రూజువెల్టును ప్రశ్నింపగా, పత్రికా ప్రతినిధుల సమక్షమున రూజువెల్టుగారు యిలా అన్నారు వీలైనంత త్వరలో యీ సమావేశం జరుగవలెననియే అందరూ కోరుకున్నారు. కాని, యీ వ్యవహారంలో అనేక సాధకబాధకాలు, సమస్యలు ఇమిడివున్నాయి. రూజువెల్టు తిగి తన అధ్యక్షపదవి జనవరిమాసంలో స్వీకరించిన పిమ్మటనే యీ సమావేశం జరుగవలెననే తలంపుతో అంతవరకు వాయిదా వేస్తున్నారనే కథ కేవలము ఊహాగానమే గాని నిజంకాదు.

ఇటలీలో తీవ్ర యుద్ధం

పోలిష్‌దళాల విజయం

లండన్, నవంబరు 23: బోలోనా రహదారిపై ఫ్లోరెన్సుకి పశ్చిమంగా నిన్న అష్టమసేన కొన్ని స్థావరాలను సంపాదించినది. అనేక జర్మను యెదురుదాడులను పంచమసేన తిరుగగొట్టి వేసింది.

అష్టమసేనకు చెందిన పోలిషుదళాలు మాంటిఫ్రాన్సును పురరాక్రమించినవి. మాంటిపియానోను ఆక్రమించుటకు తీవ్రపోరాటం జరుగుచూవుంది.

15 వ సేనకు చెందినవిమానదళాలు యుగోస్లావియాలోని శత్రుస్థావరాలపై తీవ్రదాడుల గావించి చాలా నష్టపరచినవి. 14 విమానాలు మాత్రం తిరిగి రాలేదు. జనోవా ఘాతంలో గస్తీ చర్యలు జయప్రదంగా సాగినవి.

ఫ్లోరెన్సు బోలోనా రహదారిపై యుద్ధం దారుణంగా సాగుతూ వున్నట్లు తాజా వార్తలు తెల్పుచున్నవని అ. ప్ర. విలేఖరి ఖురేషీ వ్రాస్తున్నాడు. (రాయిటర్)

మెట్జ్, సార్‌బర్గ్‌ల పతనం

పశ్చిమరంగంలో మిత్రవిజయాలు

లండన్, నవంబరు 22: ప్రథమ ఫ్రెంచి సేన మల్‌హౌసు పట్టణాన్ని ఆక్రమించుకొన్నది.

బెల్ఫోర్టు ప్రదేశాన ఫ్రెంచిసేన చొచ్చుకొనిపోయి సరాసరిగా మల్‌హౌసును శత్రుసేనలు బలముగా ప్రతిఘటించినను పట్టుకోగల్గినది బెల్ఫోర్టు కోటలో యిప్పుడు యింకా భీకరపోరాటం సాగుచున్నది అయితే ఆకోట పతనం ఆసన్నమైయున్నదని అనవచ్చు. మల్‌హౌసులో వెయ్యి శత్రుసైనికులు పట్టుపడిరి.

మెట్జునగరం ఆక్రమింపబడెనని అధికారరీత్యా ప్రకటింపబడెను.

మిత్రసేనలు సారెబర్గును స్వాధీనమొనర్చుకొని స్ట్రాస్‌బర్గు పొలిమేరలవరకు చొచ్చుకొనిపోయాయని ధృవపడని ప్యారిస్, స్విస్ రేడియోవార్తలు తెలుపుచున్నయి.

సారెబర్గును ఆక్రమించిన మిత్రసేనలు 8 మైళ్లు ముందుకు నడిచినవి.

మాన్‌దాటే యత్నం

బ్రిటిషు ద్వితీయ సేన మాన్ నదిని పలుస్థలములలో దాటుటకు యత్నిస్తున్నదనియు రూర్ ప్రాంతానగల జర్మనీ పారిశ్రామిక మండలమును ఆక్రమించడం బ్రిటిషుసేన ఉద్దేశ్యమై యున్నదనియు జర్మను ఓరర్సీసు వార్తా సంఘ సైనికవిశేషిణి తెలుపుచున్నాడు. జర్మనీలో పలుమైళ్ల రంగమున పోరాడుచున్న జనరలు పేటన్ సేనలు సీజ్‌ఫ్రీడు శ్రేణి బాహ్యారక్షణల వద్ద నున్నాయి. 9 వ సేన రోయెర్ నది కనుచూపు మేరలో ఉన్నది

రెండవ సేన అగ్రదళాలు బాన్లోగ్రామాన్ని సమీపించి వెస్లోకు మూడు మైళ్ల దూరంలో నున్నయి. మందుగుండులు మన సేనల పురోగమనానికి ఆటంకముగా నున్నవి. జర్మనుసేనలు గైలెంకిర్చెన్ ప్రాంతంలో తీవ్రంగా నిరోధిస్తూఉన్నవి. వెస్లాకు పశ్చిమంగోను జర్మన్ పరిహద్దుస అయిదుమైళ్లలోనుండే మాన్ స్ట్రీపట్టణం బ్రిటిష్ రెండోసేన వశమైంది. గైలెంకిర్చెన్ తూర్పున పురంలోయలో బ్రిటిషుసేన సీజ్‌ఫ్రీడ్ శ్రేణి బాహ్యారక్షణలను ఎదుర్కొంటున్నది.

వోజ్జెస్ వద్ద ఫ్రెంచి సప్లయి మార్గాలను విచ్ఛేదమొనర్చుటకు జర్మనులు జరిపిన తిరుగుదాడి విఫలమైనది.

మిత్రబలాలు 7 మైళ్లు పురోగమించి స్ట్రాస్‌బర్గుకు 18 మైళ్లలోనున్న సావెర్నేను పట్టుకొన్నయి. (రాయిటరు)

ఫిలిప్పీన్స్ యుద్ధంలో జపాన్ కొత్తసేన

లిమాన్‌పై శత్రు ఎదురుదాడి

ఫిలిప్పీన్స్, నవంబరు 22: లిమాన్‌పై అమెరికన్‌లు విరామంలేకుండా సమరం సాగిస్తున్నారు. జర్మనులు మిత్రసేనలతో గండికొట్టి ముందుకురావాలని తమ మొదటి సేనను తో ఉపయోగిస్తున్నారనీ, ఈ సేన తిరుగుదాడి సాగింపవచ్చునని లెటేలోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు. ఇటీవల 20 వ తేదీన ఉధృతమైన ఎదురుదాడి ప్రారంభమైంది. ఇంత బలవత్తరమైన తిరుగుదాడి ఇదివరకెన్నడూ జరగలేదు.

జపాన్ ప్రథమదళం ఎదురు దాడులను సాగించడమే గాక, సర్వనాశనాన్ని నివారించడానికి మహాభయంకరమైన ప్రతిఘటనను కూడ సాగిస్తున్నది. ప్రస్తుతం యుద్ధం జరుగుతూ వున్న ప్రాంతం జపానుసేనల రక్షణ యుద్ధానికి యిక బాగా ఉపకరిస్తుంది. లిమాన్‌కు వాయవ్యంగా జపానుసేనలు దిగుతూనే వున్నాయి.

లిమానుకు దక్షిణంగా జపానుసేనలు గావించిన ఎదురు దాడిని అమెరికనుసేనలు ప్రతిఘటించినవి.

లెటేలోని అమెరికన్ సేనలకు సప్లయిలు విమానాల ద్వారా జరుగుతూ వున్నట్లు జర్మనురేడియో ఒక టోకియో వార్తను ప్రసారం చేసింది. గాయపడిన అమెరికన్ సైనికులు విమానాలమీద గొంపోబడుచున్నారట.

మారియానాస్, పామ్‌దీవుల యుద్ధంలో జపాను 63888 మంది సైనికులను కోల్పోయినట్లు అడ్మిరల్ నిమిట్జ్ కార్యాలయ ప్రకటను తెలుపుతూ వుంది.

శత్రుశేషమును తుడిచి పేయడానికి అమెరికన్ సేనలు ప్రయత్నిస్తూవున్నాయి.

సైనాలోని జపాన్ సేనల సేనాని జనరల్ షున్‌రూకు తొలగించి జనరల్ యనూజీ ఒకముఠాను నియమించినట్లు టోకియో రేడియో ప్రకటించింది. ఫిల్లిప్పీన్ మార్షల్ హిటా సైనికవిద్య ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియోగింపబడినాడు.

కథాప్రాంతంలో శత్రుసేనలు

మిత్రపురోగమనానికి కొంత అంతరాయం

కాండీ, నవంబరు 22: కాలెమియోకు వాయవ్యంగా 8 లక్షమైళ్ల దూరంలోని మిత్రస్థావరాలపై గావింపబడిన శత్రుదాడులు తిరుగగొట్టబడినవని నేటి ఆగ్నేయాసియా కార్యాలయ ప్రకటన. కాలెమియోకు ఉత్తరంగా గస్తీ చర్యలు సాగుతున్నాయి.

చిందిన్‌కు తూర్పుగా జరిగిన సంఘర్షణలో కొందరు జపాన్ సైనికులు హతులైనారు. ఉత్తరబర్మాలో భామో ప్రాంతాల నిన్న గస్తీచర్యలు మాత్రమే సాగినవి. మోరుక్ రంగంలో శత్రుస్థావరాలపై

2-వ పేజీ చూడుడు

ఎసెంబ్లీ అధ్యక్షునిపై విశ్వాసరాహిత్యము

తీర్మాన ప్రతిపాదనకు నోటీసు

న్యూఢిల్లీ, నవంబరు 22: 'భారత ఎసెంబ్లీలో అధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానము ప్రతిపాదించుటకు నిన్న నేను నోటీసు పంపియుంటిని. సభవారి నియమనిబంధనల ననుసరించి ఆ శాఖకు బాధ్యుడైన సభ్యుని యొక్కయు, అధ్యక్షుని యొక్కయు అనుమతి మొదట పొందవలసి యున్నదని కార్యదర్శి నాకు సమాధానము వ్రాసెను'— అని కైలాస్ బిహారీలాల్ గారు నేడు చెప్పి.

అధ్యక్షుడు అడ్డువచ్చి గౌరవనీయు సభ్యుడా విషయము నిప్పుడు చర్చింపవీలులేదని చెప్పెను.

కైలాస్ బిహారీలాల్: ఆ విషయము నిప్పుడు చర్చించుట నా ఉద్దేశ్యముకాదు. పనపట్టికి, అధ్యక్షుని ప్రవర్తనకు సంబంధించిన శాఖకు బాధ్యుడైన కార్యదర్శి సభ్యుడెవ్వరో నే నెరుంగగోరుచున్నాను.

అధ్యక్షుడు: ఆయన సభానాయకుడే

(అ ప్రె)

ఆంగ్లేయుల వేరుప్రతిపత్తులు

భారతదేశ స్వాతంత్ర్య ప్రదానం మీదనే ఆధారపడివున్నాయి

కొత్త ఇండియా సహాయ కార్యదర్శి ప్రకటన

లండను, నవంబరు 22: కొత్తగా ఇండియా సహాయ కార్యదర్శిగా నియమింపబడిన లిస్టోవెలు ప్రభువు భారతదేశ పత్రికల తరపున లండనులోఉన్న విలేఖరులతో మాట్లాడుచు ఈక్రింది విషయాలు చెప్పారు.

భారతీయులు తమకిష్టమైన ప్రభుత్వ విధానమును తామే నిర్ణయించుకొనుటకు హక్కుదారులై యున్నారు. వారిష్టమైతే, బ్రిటిషు సామ్రాజ్యంలోనే చేరియుండవచ్చును. లేదా సామ్రాజ్యంతో సంబంధం విడగొట్టుకో వచ్చును. భారతీయులకుగల యీ హక్కును వారు వినియోగించుకొనే అవకాశమును ఎక్కువకాలం వాయిదా వేయడం జరగదు. ఇంగ్లాండుకు ఇండియాకు గల స్నేహభావమును విషమింపజేసేటంత కాలహరణం జరుగదు. అదిన్నీగాక, భారతదేశముయొక్క రాజకీయాభివృద్ధి విషయంలో ఆంగ్లేయుల సంకల్పశుద్ధి నిజంగా ఎంతదరకున్నదో ఆంగ్లేయులు బుజువుచేయడంవల్లనే సర్వత్ర ఇంగ్లాండుకు పేరు ప్రతిష్ఠ అనేది ఉంటుంది సాధ్యమైతే వీలైనంత త్వరలో ఒకసారి ఇండియాకు వెళ్లిరావలెనని నాకు చాలా గట్టి అభిలాషగా ఉంది.

క్యూషూపై పరల దాడి

వాషింగ్‌టన్, నవంబరు 21: మూడో దఫా తిగి నేడు సూపర్ ఫోర్ ట్రెస్ విమానాలు క్యూషూ దీవిలోని జపాన్ విమాన కర్మాగారంపై దాడి సాగించినవి. 20 జపాన్ విమానాలు నాశనం చేయబడినవి. 18 కూడా బహుశా ధ్వంసం అయి వుంటవి. 19 విమానాలు కొంత నష్టానికి గురి అయినాయి.

ప్లేగు ఫలితము

దారుణ ఆత్మహత్య

హిందూపురము, నవంబరు 22: హిందూపురమునకు 1 మైలుదూరమునందు గడ్డపల్లె గ్రామములో సంజీవప్ప అను రైతు 19 వ తేదీన గొంతుకోసుకొని ఆత్మహత్య గావించుకొనెను. స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు దర్యాప్తు గావించగా పైన జీవప్ప తమ్ముడు వెంకటప్ప అను నాతడు 17 వ తేదీన ప్లేగువల్ల పూరిబయట గుడిసెలో చనిపోయెను. గడ్డపల్లె గ్రామము ప్లేగుతగిలి యుండుటచే ప్రజలు కదలివేసిరి. ప్లేగువల్ల యితరులెవ్వరు శవమును శ్మశానము చేర్చుటకు సహాయము రానందున పైన సంజీవప్ప అతనిభార్య నారాయణమ్మ పైన వెంకటప్ప శవమును శ్మశానమునకు చేర్చిరి. ఆ మరునాడు అనగా 18 వ తేదీన సంజీవప్ప భార్య నారాయణమ్మకు ప్లేగుతగిలెను. 19 వ తేదీ అమెకు ప్లేగు తీవ్రమై తెలివితప్పెను. సంజీవప్ప యితర సహాయము లేనివాడై పూరిబయట ఒంటరిగనుండు గుడిసెలో తన జీవితము పైరోత పుట్టి కొడవలితో తన గొంతు కోసుకొని అవస్థపడి చనిపోయెను. ఆ మరుసటి రోజు అతనిభార్య నారాయణమ్మకు కొంచెము తెలివివచ్చి పల్కరించి అతికష్టముతో ప్రాకుచు గుడిసె బయటకు వెళ్లి భర్త శవమును కనుగొనెను. తొర ప్రాణముతో నున్న నారాయణమ్మను స్థానిక గవర్నమెంటు ఆసుపత్రికి చేర్చిరి. శవపంచాయితీలో ఆత్మహత్య యని తీర్మానించిరి.

ప్రజలకు అభిమానపాత్రుడయిన

జయంత్ దేశాయ్ గారిచే

డైరెక్టు చేయబడిన

1944 సం॥పు బ్రహ్మాండమైన చిత్రము

నేడే విడుదల

మనోరమ

(చంద్రా ఆర్టు ప్రొడక్షన్సు)

ది గువకేంద్రములలో

24—11—1944 తేదీ ఒకేసారి విడుదల

శ్రీ సరస్వతీ పిక్చర్ పాలెసు — బెజవాడ.

శ్రీ మినర్వా టాకీస్ — కాకినాడ.

నటించినది:

లీలాచిట్నిస్, ఈశ్వర్‌లాల్, చార్లీ, ముబారక్

మొదలైనవారు

గుడ్‌విన్ పిక్చర్సు కార్పరేషన్‌వారి రిలీజు.

జాబ్‌కో

ఎందువల్ల శ్రేష్ఠమైనది

మీరు ఒకసీసా వాడితే

జవాబు మీకు తెలియును

మద్రాసు రేసులు

ఆటం మీటింగు

మొదటి రోజు

25-11-44 శనివారం.

గత 18-11-44 శనివారమునకు నిర్ణయించిన కార్యక్రమమే 25-11-44 శనివారమునకు గూడ వర్తించును.

మొదటి రేసు మ॥ 3 గం॥లకు

ఎంపైర్ ఆఫ్ యిండియా

లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

భీమవరం, గణపవరం పరిసరముల పాలిసీహోల్డర్ల సౌకర్యార్థమై భీమవరంలోని యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియాలోను, గణపవరములో వారి 'పే-ఆఫీసు'లోను వసూలు ఖాతా తెరచియున్నాము. అచట ప్రీమియములు కంపెనీ జమలో సరికిసరి చెల్లించవచ్చును.

బ్రాంచి శెక్రటరీ,

ఎంపైర్ ఆఫ్ యిండియా లైఫ్ అస్యూరెన్సు కం. లి.

187, మౌంట్‌రోడ్, మద్రాసు.

టెండరు నోటీసు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా – డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్

తోలు ముక్కలు, షేవింగ్సు (Leather Cuttings, Shavings etc)

మొదలగు చెత్త మద్రాసు, హార్నెస్ అండ్ సాడ్లరీ ఫ్యాక్టరీలో ప్రోగగు దానిని ది 15-12-44 నుండి 6 నెలలు అప్పుడప్పుడు తీసికొని పోవుటకు టెండర్లు కావలెను.

టెండరు ఫారములు రు 2 లు చెల్లించి ఈ క్రిందివారివద్ద నుంచి బడయవచ్చును. టెండర్లు సీలువేసిన కవర్లలో పంపవలెను. టెండరు ముగియు తేదీ 5-12-44.

కంట్రోలర్ ఆఫ్ సప్లైస్ (డిస్పోజల్సు)

మద్రాసు, 21-11-44.

తోలు! గ్రాత పోకడ!!

నవరసు బంగారు – కావలసినవ్యక్తు పొట్టు చేసుకోవచ్చును.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టువేసినవి కావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడి యుంది. కొద్ది ఖర్చుతో ఎక్కువ గౌరవము.

మా ఖాతాదారులందరు మా టి.పి. యస్. గోల్డన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తక్కు కున్నవీ, అట్లు లేకుండా లేయవలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవిత కాల గ్యారంటి రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము 1-కి కూ. 10-0-0.

వి. పి. చార్జి కూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,

280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు.

ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

బ్రిటానియా డైమండ్ కంపెని

రంగూన్ కమలములు తయారింపువారు

తిరుచినాపల్లి.

దరలదాలిత పచిత్రం.

బోకువర్తకులకు దారాళమైన కమీషన్.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ

N. N. SEN & CO., LTD.,

AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.

18/1&19, Lower Chitpur Road

CALCUTTA.

లోకల్ స్టాకిస్టులు:

రవి అండ్ కో, బందరు వీధి, మద్రాసు.

ప్రకటన

కొవ్వూరులో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కె. సి. చన్నకేశవయ్యర్ గారిని శ్రీ పి. పార్థసారథిగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది. 20-11-44 తేదీ నుండి నియమించినాము.

మేనేజరు.

గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర శు॥ నవమి 1944 నం॥ నవంబరు 24 శుక్రవారం

సూ॥ న రా 7-11 శత ఉ 8-43 పూర్వాభా తె 7-9 వర్జ్యం ప 2-42 మొ 4-12 కు.

శు॥ దశమి నవంబరు 25 శనివారం

శో॥ ద సా 5-50 ఉభా తె 5.29 వర్జ్యం ప 4 7 మొ 5-36 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర శు॥ నవమి

శుక్రవారము

పట్టాభి

'ఇతడు నావాడ'ని ఆంధ్రజాతి తలయెత్తి చెప్పుకోదగ్గ వ్యక్తులలో డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులొక్కడు.

'పట్టాభి' గారి కీర్తి వల్లరులు ఏనాడో ఆంధ్రరాష్ట్రపు టెల్లలను అతిక్రమించి యావద్భారత భూమి కెగబాకినవి.

ఆంధ్రదేశంలో ఏ మూలనో రోగులకు మందు లిస్తూ, అజ్ఞాతంగా జీవితం వెళ్లదోసుకోవలసిన సామాన్య మాండలిక వైద్యుడు, నేడు అఖిల భారత నాయకుడై, ఆధునిక భారత నిర్మాతలలో వొక్కడుగా భావించబడటం అసాధారణమైనవిషయం. పట్టాభి సీతారామయ్యగారి స్వయంకృషీ, స్వీయప్రతిభా విశేషాలే వీరి నీ మహోన్నతపదవికి కొనిపోయినవి.

పట్టాభి సీతారామయ్యగారే విషయంలో ప్రజ్ఞావంతులో చెప్పటంకంటే, ఏ విషయంలో ప్రజ్ఞావంతులు కారో చెప్పటం కష్టం. ధారణా బృహస్పతులు. ఏకసంథాగ్రాహులు, బహుభాషా విశారదులు, రసజ్ఞులు, రాజనీతిజ్ఞులు, భిషగ్వరులు, ప్రఖ్యాత పత్రికారచయితలు, వక్తలు, వ్యాఖ్యాతలు, వ్యవహారదక్షులు, సర్వవృత్తులూ, వీరియందు సర్వాంగసంపూర్ణస్ఫూర్తిని పొందినవి. సర్వకార్యధురంధరులైన పట్టాభిసీతారామయ్య పంతులు గారివంటి వ్యక్తులు ఆంధ్రదేశంలోనే గాదు, భారతవర్షంలో కూడా అతివిరళంగా కనుపిస్తారు.

ఇంతటి ప్రాభవోపేతులైనప్పటికీ, అతినిరాడంబరత్వంవల్లనూ, స్వవిషయప్రచారపై వీరికి గల వైముఖ్యతా కారణంచేతనూ వీరి కీర్తి విదేశాల కంతగా వ్యాపించి వుండలేదు.

భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతాన్ని భారతవర్షంలో ప్రచారానికి తేవడంలోనూ, ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను కాంగ్రెసుచేత ఒప్పించడంలోనూ పట్టాభిగారు సలిపిన కృషి అమూల్యం; ఆంధ్రులకు చిరస్మరణీయం. పలనాటికి బ్రహ్మనాయునివలె భవిష్యదాంధ్రరాజ్యానికి పట్టాభే ప్రధానికా దగినవాడు.

శ్రీ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు

ఉపదేష్ట: అభినవ విద్యారణ్యులు

అనాదీ ఒక దారి. ఆయన మార్గము ఆయనకు తోచినవారినే పోతాడు. తన దారిలో ఉన్న నిష్పత్తనము యెంతో కాలానికో లోకము మెచ్చుకొనేట్లు చేస్తాడు. అది ఆయన పద్ధతి. విదేశ వస్త్ర బహిష్కారము – తన్మూలక ముగా మూంగెష్టరు మిల్లు లన్నిటి నీ మూయించడమును వరకూ ఆయన చూపు పోయింది. ఆ దారి పట్టినాడు. ఇద్దరు ఉత్పత్తిలో పడ్డారు. దాంట్లో కూడ "అధికారి"ని అని లోకానికి చూపించినాడు ఆ విషయములో ఏ సలహాకారులనీ గాంధీమహాత్ముడు అంగీకరించినాడు అయినప్పటికీ అడగవలసిన స్థితికి తీసుకొని వచ్చినాడు.

పది సంవత్సరాలయింది. 1930 దాటే సరికి మాంచెష్టరు మిల్లులు మసకాడినవి.

* * *

అసలు ఆయన జీవితారంభము నుంచీ ఈనాటివరకునూ అనంతముఖాల నడిచినాడు. బి. ఏ. అయినాడు. ఉపాధ్యాయుడు అయినాడు. వైద్యవిద్యకు బయలు దేరినాడు. యం. బి. సి. యం పట్టాలు తీసుకొన్నాడు. కాని అందులో నే ఉండిపోయినాడా–లేదు. జాతీయోద్యమములో పాలుగొన్నాడు. ఊరికే పాలుగొనడము కాదు, ఆనాడు ఏ భారతీయుడికీ తోచనియు క్తులతో జాతీయవాదాన్ని నిలవబెట్టినాడు.

అనంతమయిన శక్తి, అపారమయిన బుద్ధిబలము, మహత్తర ధారణాశక్తి, అత్యమోఘమయిన గ్రహణశక్తి.

* * *

ఇదీ అని సంకల్పించినాడో అది సిద్ధి అయినదన్నమాట. అంగ్రులకు సొంతముగా ఇన్‌షూరెన్సు కంపెని ఉండవలెనను కొన్నాడు. తెల్లవారేసరికి ఇన్‌షూరెన్సు అతి మామూలు మనుష్యులతో ఆరంభించినాడు. జయప్రదముచేసి చూపించినాడు. అంతేకాదు; ఇన్‌షూరెన్సు మీద ఆయన అధికారి, ఇండియా గవర్నమెంటువారు ఆ విషయమువిూద ఆయన్ను పాత్రుడు ఇవ్వమన్నారు. ఇచ్చినాడు. ఆవిషయము మంత్రాంతదేశములో ఆయనకు ఒక్కడికే తెలుసును అనిపించినాడు.

* * *

తెలుగువారికి బాంకు ఉండవలెనను కొన్నాడు. మళ్లీ తెల్లవారేసరికి ఉళ్లో ఉన్న నల్లుసోనూ అంగ్రాబ్యాంకు తయారు అయింది. బాంకింగ్ మీద ఆయన అధికారి గవర్నమెంటు జోహారు అన్నది. ఆయన సాత్యము పుచ్చుకొన్నది.

* * *

దక్షిణహిందూస్థానములో పత్రికలకు నిష్పాక్షికతపోయింది. ఇచ్చకాలమారిపి అయినవి. లోకవంచనము జరుగుతున్నట్లు తోచింది. అంతే–బందరులో "జన్మభూమి" బయలుదేరింది. ఇంత నిష్పాక్షికముగా పత్రిక ఉండవలెను అని చూపించినాడు. యమ నిర్భయము అయినది. ఆనాడు గుబ్బాయవన్ మంత్రి అదాయ వ్యయపట్టి పత్రికలో అచ్చువేయించినాడు. ఆయన ధైర్యానికి, సాహసానికి, దక్షిణాపని అంతా దద్దరిల్లిపోయింది.

* * *

బాగా వయస్సువచ్చిన తరువాతనైనను–తనకు సంస్కృతభాష రాకపోవడము లోపముగా తోచింది. ఆలోచించుకొన్నాడు. బందరులో (నల్లశాస్త్రి) ముక్కపాటి సూర్యనారాయణ శాస్త్రుల వారి సన్నిధ్యములో శూర్పు న్నాడు. సంస్కృతభాషను కరతలామలకము చేసుకొన్నాడు. వాల్మీకి రామాయణము మీద ఆయన అభినవగోవిందరాజస్వామి అయినాడు.

* * *

ఆయన నోరు ఎత్తినాడో–ఇంగ్లీషులో తెలుగులో హిందూస్థానీలో ఝరీ వేగముతో ప్రసంగిస్తాడు. ఎంత భయంకరముగా ప్రసంగిస్తాడో అంత ప్రసన్నముగా ప్రసంగిస్తాడు కలము ఎత్తినాడో అత్యమోఘముగా వ్రాస్తాడు. ఎంత గంభీరముగా వ్రాయగలడో అంత అపహాస్యముగా వ్రాయగలడు. తల తిరిగిపోయి మతిచెడేట్లు అంకెలూ ఈయగలడు. మహాకావ్యమూ చెప్పగలడు.

* * *

చదివింది వైద్యము. చూపించింది వ్యాపారము. పాల్గొన్నది రాజకీయాలలో. కాంట్రాక్టు ట్యూషన్ విషయము వచ్చింది. అది మహా మేధావులయిన న్యాయవేత్తలకు సమస్యా గుర్తుగను అయినది. ఆయనకి మాత్రము అది సుగమము అయినది. కాన్‌స్టిట్యూషన్ మీద పుస్తకమే వ్రాసినాడు.....

ఇది అదీ ఏమిటి అయిన ఏ విషయము లోకి పోయినా చిటారు కొమ్మకు ఎక్కి కూచుంటాడు. అయితే ఏదీ ఎప్పుడు చేస్తాడో అది ఆయనకే తెలియవలెను. బ్రహ్మాండము అంతా మూటకట్టుకొని వచ్చి ఆయన యెదుట నిలుచుని యీ సమయానయిది వద్దు అన్నా ఆయన వినడు. తల పెట్టిన పని చేసి తీరవలసిందే.

ఆయన యెన్నడూ ఏ విషయములోనూ కాదు—బుద్ధి కుశలతకు సంబంధించి నంతవరకూ ఏ విషయములోనూ ఆపజయము అనేది యెరగడు.

* * *

ఈనాటికీ ఏనాటికీ ఆయన కాంగ్రెసుకు సలహాదారు. అంకెల విషయము వస్తే యావద్భారత భూమిన్నీ ఆయనకు పాదాక్రాంతము కావలసిందే.

ఆయనవాక్కు దారుణాఖండల శస్త్రతుల్యము, అది స్వపర భేదాన్ని పాటించదు. స్థలాస్థల భేదాన్ని పరికించదు. ఆయన మాటకు భయము వేస్తుంది. ఏమి చెప్పినాడు అనే ఆలోచన వస్తుంది. గౌరవము కలుగుతుంది. దారి–రహదారి మాత్రము చూపిస్తాడు. ఎవరు వెంటవస్తున్నారు, ఎవరు రావడములేదు అనే జిజ్ఞాసే ఆయనకు ఉండదు. వీటి అన్నిటికీ పైపెచ్చు ఇంకొకటి ఉంది. మేధావంతుల–బుద్ధిమంతులు ఆకును పోయినదాన్ని పోదాము ఏమయి నాసరేనని వెంటబడితే వారికి తెలిసీలోపలనే మరొకదారి పట్టుకొని ఎక్కడికో పోయి నిలుచునిఉంటాడు. ఇదీ ఆయన పద్ధతి. ఇంతకూ ఆయన ఉపదేష్ట ఉత్తమ ఉపదేష్టకాదు. మహావాఖ్యాత. ఆదిశంకరుడు, చేతనయ్యా చేతగాకనో వదలివేసిన వేదములకు భాష్యము చేసిన మాధవ విద్యారణ్యుడు, పాణిని అష్టాధ్యాయి సూత్రాలకు వార్తికాలు చెప్పిన వరరుచి, వాల్మీకి రామాయణానికి విపుల వ్యాఖ్యవ్రాసి జగత్తునంతా ముగ్ధమోహనముచేసిన గోవిందరాజస్వామి, సంఘము భ్రష్టమయిపోతున్నదని మహా వ్యథ పడి కర్మవ్యాఖ్య చేస్తిని నకు మారిలభట్టు లేక సంస్కృత వాఙ్మయానికి మహా వ్యాఖ్యలు చెప్పిన కోలాచల మల్లినాథ పండితుడు మొదలయిన మహావ్యాఖ్యాతలు జ్ఞాపకము వస్తారు శ్రీ పట్టాభి సీతారామయ్యగారిని, తలవగానే .....

వారందరూ ఆంధ్రావనిలో పుట్టినవారే, వారి కాలములో వారిని ఆంధ్రలోకము మెచ్చుకొన్నదో లేదో తెలియదు. కాని వారు జగత్తు ఉన్నంతవరకూ జీవించి ఉంటారు. పట్టాభి సీతారామయ్యగారున్నూ అంతే. ఆయన అభినవ విద్యారణ్యులు.

ఈ విషయము గాంధీమహాత్ముడు మొదలయినవారు గమనించినారు. అందువల్లనే వారాయనకు వదలరు. వదలలేరు.

తెలుగువారు–బుద్ధి జాడ్యజనితోన్మాదులుగా ఉన్న నేటి తెలుగువారు ఈసూత్రం తెలుసుకోలేకపోతున్నారు: తెలుసుకోలేకపోయినారు.

చౌరవ, పట్టుదలసహజగుణాలు

శ్రీ పట్టాభిగారి 65 వ పుట్టిన రోజు పండుగ అహ్మద్‌నగర కారాగారంలో. ఈయన పూర్తినామం భోగరాజు పట్టాభి సీతారామయ్య. వైద్యుడు. కనుక డాక్టరనేది పేరుతో జతపడింది. డాక్టరు పట్టాభి అనేది యెందరెందరికో ప్రియనామం. పట్టాభి అనేది ఇంటి పేరుగా వాడుకలో మారింది.

1942 ఆగస్టు 8 తారీఖు సాయంత్రం బెజవాడ రైలు స్టేషన్ ఫారం మీద బొంబాయి సాగరంపుతూ యెంతో ముచ్చటగా, సరసంగా, ఆప్యాయంగా మాట్లాడుకున్నాం. అప్పట్లో మళ్లీ కలుసుకోము, కారాగారవాసం తప్పదని అనుకున్నామని చెప్పలేము అనలేదని చెప్పలేము.

పదవివలన పేరు ప్రఖ్యాతులు గడించినవారు పలువురు. స్వీయ సామర్థ్యముచే విఖ్యాతుడుకాగా పదవులే వచ్చి వరించినవాడు డాక్టర్ పట్టాభి.

పుట్టింది పశ్చిమగోదావరిజిల్లాగుండుగొలనులో, అత్తవారిదీశు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ. ఉన్నది కృష్ణాజిల్లా బందరు. అందువల్ల మూడుజిల్లాలవాడి నని చెబుతాడు.

పిన్ననాటినుంచీ చూపవ పట్టుదల సహజగుణా లైపోయినవి.

ఎంత సమ్మోహనంగా అనర్గళంగా ఉపన్యసించగలడో అంత అనునయంగాను ధాటిగాను రచనచే మెప్పించగలవాడుకూడ సభలలో అడ్డు ప్రశ్నలు వేసినవారిని ఎలా అడ్డుకట్టగలరో అన్నది వర్ణనాతీతం.

కాంగ్రెసు జన్మకు అయిదేళ్లుముందు ఆయన జననం. జీవన కర్తవ్యకార్యాలకు పాతగ్గ శిక్షణతో బందరులో వైద్యవృత్తి ప్రారంభం. కృష్ణాపత్రిక స్థాపన, రెండు మూడేళ్లు హెచ్చుతగ్గుగా అప్పుడే కాంగ్రెసులో ప్రవేశం. అదిమొదలూ అఖిల భారత కాంగ్రెసుసంఘంలో సుమారు 30 ఏళ్ళ సభ్యత్వం. సుమారు పదేళ్లు కార్యసంఘ సభ్యత్వం. 1919నుంచి పదేళ్ళు జన్మభూమి వారపత్రిక ఇంగ్లీషులో సాగించి పత్రికాలేఖకుడుగా దేశమంతటా ప్రసుతుడయినాడు.

జాతీయవిద్యయొక్క అవశ్యకతను గ్రహించి శ్రీ కోపల్లె హనుమంతరావు పంతులుగారి కలయికతో, కాంగ్రెసు ఈ విషయం తలచకముందే ఎన్నడో జాతీయ విద్యను గురించి ప్రబోధించినవాడు. సాంగోపాంగమైన విషయ విచారణకేమి, సుశిక్షితమైన పరిశీలనకేమి, నిరుత్తరమైన సమర్థనకేమి, ఆయన వ్రాసిన గ్రంథాలు గౌరవగడించినవి. రెండు భావాల్లోను అనర్గళమైన వాగ్ధారా, అలాగే ఉర్దూలో నూ, దక్షిణ భారత నాయకులలో నేమి సకల దేశనాయకులలోనేమి ఉర్దూను స్వభాషగా చేసికొని ఇంత అవలీలగా ప్రసంగించగల వారు కొద్దిమందే. సమకాలీన దేశచరిత్ర పఠించేవారికి ఆయన గ్రంథాలు అమూల్యం. నేషనల్ ఎడ్యుకేషను, ఇండియాను నేషనలిజం అనేవి తొలి పుస్తకాలు. ఆరోగ్యజ్ఞానానే ఆరోగ్యశాస్త్రము అని తెలుగులో వ్రాశారు. భాషా ప్రయుక్తంగా రాష్ట్రవిభజన కావించాలని 1916 లోనే ఇంగ్లీషులో చిన్న పుస్తకంవ్రాశారు. అన్ఖద్దరన్నదీ సంగ్రహంగా ఇప్పటికీ ప్రమాణ గ్రంథం. నానా రాజ్యప్రభుత్వాలను గురించి తెలుసుకోవాలని కలిగిన అదొక పుస్తకం వ్రాశారు. సరే కాంగ్రెసు చరిత్ర 21 భాగాల్లోకి తర్జుమా అయి దేశం సొత్తు అయింది కదా! ఆర్థికంగా భారతదేశం ఎల్లా తొల్లి పోయిందీ తెలుపుతూ వ్రాసిన గ్రంథం సాటిలేనిది – గాంధీవాద సమాజవాదాల తారతమ్యపతన చేసినదన్నీ గాంధీబోధను గురించి వ్రాసినవన్నీ ఇటీవలి రచనలు–ఈయన 1942 ఆగస్టుసరకూ 1885 నుండి సంఘటిల్లిన కాంగ్రెసు చరిత్రను రెండో సంపుటంగా సిద్ధపరిచారు. ఈయన ఒక రచయితగా మాత్రమే ప్రసిద్ధుడుకాదు, బహుభాషా కోవిదుడనే కాదు ఈయన భూషణ. రాజకీయాల్లో అందవేసినచేయి అనే కాదు మన్నన. గాంధీ వ్యాఖ్యాత అని మాత్రమే కాదు. ఈ కారణాలలో ఏ ఒక దానివల్లనో మాత్రమే ఆయన దేశమాన్యుడుకాలేదు. వీటన్నిటికన్న ప్రధానంగా వీటన్నిటికీ ఊతంగా ఆయనయందు శక్తిమంతమైంది. ఆ స్వయశక్తి ఉన్నందుననే ఆయన ఏమి తలపోసినా, ఏమి తలపెట్టినా, దేనికి పూనుకున్నా, ఏదన్నా, ఏమి వ్రాసినా తేజమైనా వీరుపోకుండా ధన్యమైంది. గాంధీగారి సాగత్యంలో చాలా వికసించి వర్ధిల్లిందీ ఆయన మానసం. ఇటీవల అంతర్దృష్టి, జిజ్ఞాస ఎక్కువగా దోతకం అవుతూవచ్చాయి. ప్రకృత ప్రవాసంలో ఇవన్నీ ఇంకా పార్థకం కావచ్చు.

సదానంద్,

హిందూలాకోడ్

బరంపురం, నవంబరు 20: హిందూలా కోడ్ సవరణ విషయమై సభ జరిగింది. సనాతనులు ఈ సవరణలు అమలులో కివస్తే సంఘము నాశము అయిపోతుందిఅన్నారు. న్యాయపతి బలరామదాసుగారు (రిటైర్డు జడ్జి) డాక్టరు కే సత్యనారాయణగారు మొదలైన ప్రముఖులు ఈ సభవారికి తీర్మానముచేసే అధికారములేదని ప్రసంగించినారు. ఈ విషయంలో వాగ్వాదాలతో సభ ముగిసింది.

జయప్రకాశ్ నారాయణగారి అర్జీ

అయన వకీలు వాదన

లాహోర్, నవంబరు 22: శ్రీ జయప్రకాశనారాయణగారు త్రోత్తగా దాఖలుచేసిన హెబియస్ కార్పస్ అర్జీని నేడు లాహోరు హైకోర్టులో జస్టిస్ మహమ్మద్ ముసీరుగారు చిత్తగించారు.

జయప్రకాశగారు అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శి; ఇపుడు లాహోర్‌కోటలో నిర్బంధించబడి ఉన్నారు.

పోలీసువారు నానాకోభాపెట్టి హింసించారని అర్జీలో ఆరోపించారు. కోట అనేది పేరుకేగాని జైలునియమాలు ఏమీ లేని పోలీసు లాకప్పనే కోట అని పెద్ద పేరు పెట్టారు.

మహాత్ముణ్ని నిర్బంధించిన ఆగాఖాన్ భవనమేగాని కాంగ్రెసు కార్యసంఘ సభ్యులనుంచిన అహ్మద్‌నగర దుర్గమేగాని బొంబాయి ప్రభుత్వపు జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉన్నవని అర్జీలో ప్రస్తావించారు.

జయప్రకాశ నారాయణగారి వకీలైన జీవన్లాలు కపూరుగారు నారాయణగారిని గత సంవత్సరం సెప్టెంబరులో నిర్బంధించింది మొదలు నానాటికీ జరిగిన ఉదంతాలన్నీ వరసగా తెలియజెప్పారు. ఎవరు నిర్బంధించింది, యెక్కడ నిర్బంధించింది యెవరికీ తెలియదని కోర్టువారి ప్రశ్నకు వకీలు జవాబు చెబుతూ యిలా వివరించారు.

1943 సెప్టెంబరులో జారీ అయిన అసలు నిర్బంధపు ఉత్తర్వును 1818 సంవత్సరపు మూడో బెంగాలు రెగ్యులేషన్నుననుసరించిన ఉత్తర్వుగా మార్చారు. క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 491 సెక్షను ప్రకారం హైకోర్టు విచారించటానికి ఉన్న హక్కును ఎగరగొట్టాలనే ఇలా మార్చారు. గడిచిన జులై నెల ఒకటో తారీఖున పంజాబు సి. ఐ. డి డెప్యుటి ఇన్‌స్పెక్టరు జనరలుకు జయప్రకాశనారాయణగారిని వశపరుస్తూ పంజాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శియైన యస్. సి. బూస్‌గారు ఉత్తర్వు చేశారు.

జులై 30 తారీఖున జయప్రకాశగారు ఒక అర్జీ యిట్టిజే దాఖలుచేసే పోలీసువారు క్షోభపెట్టి హింసిస్తున్నారని నేర మెన్నారు. అప్పుడు అర్జీ చిత్తగించిన జస్టిస్ తేజసింగుగారు న్యాయాన్యాయాలు విచారించగల అధికారం హైకోర్టుకు లేదని నిర్ణయించారు. నిర్బంధాలను గురించి కేంద్రప్రభుత్వా జారీచేసిన శాసనాన్ననుసరించిన కేంద్రప్రభుత్వ ఉత్తర్వల్లనే ఇప్పటి నిర్బంధం ఏర్పడింది.

ప్రతివాదం

1944 సంవత్సరపు మూడో శాసనాన్ననుసరించి హైకోర్టు అధికారం నిషిద్ధమని ఎడ్వకేట్ జనరలగు వసంత కృష్ణ ఖన్నాగారు వాదించారు.

ఇప్పటికి తత్ర్యదురుద్దేశ పూర్వకంగా చేసింది కాదని రుజువు అయితే కోర్టుకేమీ అధికారం ఉండదని న్యాయాధిపతి సెలవిచ్చారు.

ఎప్పటికపుడు నిర్బంధపు ఉత్తర్వుల మతిబు మార్చివేస్తూ ఉండుటవల్ల దురుద్దేశ పూర్వకమేనని శంక మవుతోంది. నేరారోపణలను హైకోర్టు విచారించ కుండా తప్పించుట మెలాగా అనేదే ప్రారంభం నుంచీ ఉద్దేశంగా ఉందని వాదితరపు వకీలు వక్కాణించారు.

ఎవరు నిర్బంధిస్తున్నారో అనే దానికన్న ఎక్కడ నిర్బంధించి ఉంచుకున్నారనేదే అర్జీదారు ఆక్షేపణగా తోస్తున్నదని ఎడ్వకేటు – జనరలు చెప్పెను.

అంతట కపూరుగారు నవంబరు 16 వ తేదీన పోలీసు అధికారుల సమక్షంలో పంజాబు సివిలు సెక్రటేరియటులో శ్రీ నారాయణగారితో మాట్లాడిన వృత్తాంతం తెలుపుతూ పోలీసువారు వినకుండా జయప్రకాశగారు కొన్ని సంగతులు చెప్పాలనుకున్నా పోలీసులు కదలి పోతేదనీ దీన్ని గురించే ఇపుడు కోర్టులో ఒక కాగితం దాఖలు చేశారనీ తెలిపారు.

శాసనాన్ననుసరించి ప్రభుత్వపు ఉత్తర్వు ఎంత దురుద్దేశ పూర్వకమైనప్పటికీ క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 491 సెక్షను ననుసరించి ఈ కోర్టుకు అధికారం ఉండదా అని న్యాయమూర్తి ఎడ్వకేట్ జనరల్ నడిగెను.

అవును అని ఎడ్వకేటు జనరల్ జవాబు చెప్పి కోర్టు మరల సమావేశమైనపుడు చెప్పటంలో ఉత్తర్వు దురుద్దేశ పూర్వకమైందని రుజువుచేసే భారం వాదిదేనని, అలాగు జరుపు అయినట్లయితే కోర్టుకు అధికారం ఉంటుందనీ చెప్పెను.

జయప్రకాశ నారాయణగారిని నిర్బంధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వు దురుద్దేశ పూర్వకమైందని రుజువుచేయుటానికి కొన్ని రికార్డులు చూడాలని కపూరుగారు న్యాయవాది కోరారు.

అంతట నవంబరు 29 కి విచారణ వాయిదాపడింది.

స్టేటు కౌన్సిలుకు నామినేషనులు

మదరాసు, నవంబరు 23: స్టేటుకౌన్సిలు సభ్యత్వము ఒక స్థానమునకు యీదిగువ వారు నామినేషనులు దాఖలు చేసిరి:

(1) మొసలికంటి తిరుమలరావుగారు (కాకినాడ), (2) యం. శ్రీనివాసావారి (తిరుపతి), (3) పి. వి. కృష్ణయ్యచౌదరి (గుంటూరు), (4) పి. యస్ భావ్యాంకెట్టి (మదరాసు), (5) వి కూర్మయ్య (బెజవాడ), (6) రాజా బి. కాశీపతి నాథపిల్లై (టిన్నెవెల్లి), (7) టి. యస్. రామస్వామయ్యంగార్లు (మదరాసు)

నామినేషనుల గడువు నేడు 3 గం. సు. 28 వ తేదీన పరిశీలన జరుగును.

బి. ఎస్. మూర్తిగారి ఉపసంహరణ

మద్రాసు, నవంబరు 23: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు నాయకుల సలహా ననుసరించి శ్రీ బి యస్. మూర్తిగారు, రామదాసుగారి మరణముచే ఖాళీ అయిన స్టేటు కౌన్సిలుస్థాన ఎన్నికకు అభ్యర్థిగా నిలుచుటలేదని శ్రీ బి. యస్. మూర్తిగారు తెలుపుచున్నారు.

ఐ. సి. ఎస్. ఆఫీసరు అస్తిజప్త్

కలకత్తా, నవంబరు 22: పోలీసువారు దరఖాస్తు దాఖలుచేయగా 24 పరగణాల జిల్లాజడ్జి జే. డే. ఐ. సి. ఎస్ గారు ఎస్. కే. ఘోషు ఐ. సి. ఎస్. తాలూకు ఆస్తులను జప్తు చేయుటకు తాత్కాలికమైన ఉత్తరువు గావించి, ఘోషుగారు బర్మా నుండివచ్చిన కాందిశీకుల సంక్షేమ చీఫ్ అడ్మినిస్ట్రేటరుగా నుండెను.

ఇండియా ప్రభుత్వమువారికి జెందిన 30 లక్షల రూ సందర్భమున నమ్మకద్రోహము చేయ కుట్రపన్నెనను నేరారోపణముపై ఘోషుగారు మరి 11 గురితో అరెస్టుకాబడియుండెను. జప్తుచేయవలసినదని న్యాయమూర్తి ఉత్తర్వు చేసిన ఆ స్థలములో ఘోషుగారి తాలూకు యిండ్లు 6 కలవు. వానికిమ్మకు 18 లక్షల రూ. యు. ప్రై.

డ. ఇంగ్లాండ్‌పై దాడి

లండన్, నవంబరు 22: నేడుదయం దక్షిణ ఇంగ్లాండుపై శత్రు విమానాలు దాడి గావించినవి. ఆస్తి ప్రాణనష్టాలు కలిగాయి.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

దిగ్బంధం గట్టిచేయబడింది. అనేకమంది శత్రుసైనికులు హతులైనారు, పిన్వేకు ఉత్తరంగా రైల్వే ప్రాంగణంలో తీవ్ర పోరాటం జరిగింది. అరకాన్ రంగంలో మార్పేమీ లేదు. దక్షిణ బర్మాలోని శత్రు పారిశ్రామిక కేంద్రాలపై విమానదాడులు గావింపబడినవి. చిక్‌విన్ ప్రాంతంలో ఒకవంతెన కూల్చబడింది. రెండు వంతెనలకు కొంత నష్టం కలిగింది. గత 8 నాళ్లుగా జరిగిన వైమానికచర్యల్లో 4 విమానాలు మాత్రం కన్పించకుండా పోయినవి.

50 గజాల్లో శత్రుసేన

కథవైపుకు మిత్రసేనల పురోగమనాన్ని శత్రుసేనలు అడ్డినవనీ, ఇచట సరికొత్త జపాన్ సేనలు కనిపించినవనీ, ఇచట సరికొత్తజపాను సేనలు కనిపించినవనీ, ఈసేనలు మిత్రస్థావరాలకు 50 గజాల దూరంలో నే ప్రవేశించుకుపుచున్నాయనీ నేడు మిత్రకార్యాలయంనుంచి వెలువడిన ఒక పత్రికాప్రకటన వెలువరించింది పిన్వేరైల్వేస్టేషనుకు కొద్ది దూరంలోనే ఈ సేన వుందిట.

మిట్కినా – మండలే రహదారిపై జరిగిన సంఘర్షణలో మిత్రసేనలు 50 మంది శత్రుసైనికులను తుదముట్టించెను.

ఈ కొత్తదళాలు ఒక నెల్లవళ్ళన్ని సస్యుయి స్థావరంతో సంబంధం లేకుండా చేసి వేసినట్లు, ఈ నెల్లవళం రెణ్ణాళ్లు పోతాడే సరికి ఆహారకొరత ఏర్పడుతుంది. తరువాత మరో మిత్రదళం రహదారిని స్వాధీనం చేసుకొని ఆహార పదార్థాలను పంపకలిగెను.

వైమానికబల ప్రాధాన్యం

లండన్, నవంబరు 22: జపానులో ప్రకటించడానికి బర్మాలో మనకో విమానబలం అధికంగా వుండాలని ఎయిర్‌మార్షల్ బాల్‌డ్విన్‌గారు నేడిచట గానించిన ప

కంట్రోల్సు ఉంటే

ఉత్పత్తిదారుకు సరసమైన ధరవచ్చును, చిల్లర అమ్మకం దారుకు న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన ధరలకు వస్తువులు వచ్చును.

పాదరక్షల వెలలు

ఇప్పుడు కంట్రోల్ చేయబడి యున్నవి. గరిష్ఠ ధరలు రూ.2 నుండి రూ.18 వరకున్నవి

దిగుమతి చేయబడినవి, కొలతలిచ్చి చేయించేవీ తప్ప, ఇతర అన్నిరకాల బోళ్లు మొదలైన వాటిఖరీదులు 1944 ఫుట్ వేర్ కంట్రోల్ ఆర్డర్ నుండి, 1944 జూన్ 23 నుండి, కంట్రోల్ చేయబడియున్నవి.

ముఖ్యమైన అన్నిరకాల బోళ్ళ (చెప్పుల) కు గరిష్ఠధరలు నిర్ణయించబడినవి. "ఫ్లెక్స్" "బాటా" ఫుట్ వేర్ ప్రతి ఒక్కరకానికీ కూడా స్పష్టంగా వెలలు నిర్ణయించారు. ఢిల్లీలోని సివిల్ లైన్సులో ప్రచురణల మేనేజరుపద్ద నుండిగాని ప్రభుత్వ ప్రచురణలు అమ్ముడానికి అధికారమీయబడిన ఏ ఏజెంటు నుండిగాని 1 అణాకు, తపాలాఖర్చు మీరు లేకనే, పూర్తి వెలలుగల జాబితాలు మీకు లభింపగలవు. వ్యాపారస్థులు రమపాపులలో తఖరలు ప్రాముఖ్యంగా కనపడేలాగున, ఏర్పాటు చెయ్యాలి. పాదరక్షలను తయారుచేసే వారుకూడ, బోళ్లు మొదలైన వాటిపై వాటివాటి బ్రాండ్ (రకమును) పేరును, వెలను (కొలతలు), ఖరీదు పక్కగా ముద్రించవలసియున్నది.

యదార్థ విషయాలు తెలుసుకోండి మీహక్కులను కోరండి



హెచ్చు డబ్బు చెల్లింపకండు. ఎక్కువ ఛార్జీచేసిన కేసులను మీజిల్లా మేజిస్ట్రేటుకు రిపోర్టుచెయ్యండి. విదేశాలనుండి దిగుమతి చేయబడినవి గాని కొలతలిచ్చి ప్రత్యేకం చేయించినవిగాని ఇవి కేవలం ఏ బోళ్లూ రూ. 18 మించ కూడదని జ్ఞాపకం ఉంచుకోండి.

న్యూఢిల్లీలోని ఇండస్ట్రీస్ & సివిల్ సప్లయిస్ శాఖవారిచే ప్రకటింపబడినది.

AAA 1912 TG

మదరాసునకు కాంగ్రెసు మేయరు

ఎం. రాధాకృష్ణ పిళ్లెగారు ఎన్నుకోబడిరి

మదరాసు, నవంబరు 23: మదరాసు కార్పొరేషనకి ఎం. రాధాకృష్ణ పిళ్ళెగారు, కాంగ్రెసుపార్టీ అభ్యర్థి మేయరుగ 37-26 వోట్లతో యెన్నుకోబడిరి. ఎస్. దేవశిఖామణి పిళ్ళగారు డిప్టీ మేయరుగ యెన్నుకోబడిరి. ఎన్నికలందు వోటు తీవ్రముగ నుండెను. సభ్యులు 65 నుండి లో 63 గురు హాజరయిరి. మేయరు ఎన్నికకు నల్గురు అభ్యర్థులు నిలబడిరి. ముందుగ 5 గం. కన్వెంషను ప్రకారం ఇంధార్మలు సభ డిప్టీమేయరు భాష్యంచెట్టిగారి అధ్యక్షతను జరిపిరి. అపుడు తొలిసారి వోటు గైకొనగ ఎం. రాధాకృష్ణపిళ్ళెగారికి 31, టి. సుందరరావునాయుడికి 11, టి. ఆర్. కోదండరాము మదల్యారుకు 11, దామోదరం నాయుడుకి 8 వోట్లు వచ్చినవి. ఆఖరువారిని తొలగించి రెండో సారి ఓట్లు గైకొనే సమయానికి మేయరు నియంతుల్లాగారు అధ్యక్షత వహించిరి. ఇంతలో 5-45 గంట లయినందున నిబంధనల ప్రకారం జరుగవలసిన సాధారణ కార్పొరేషను సభజరిపిరి. అలజాండరు గారు (పోర్టు ట్రస్టు) రాజభక్తి ప్రకటనం గైకొనిరి. సింహాళంనుండి అపుడే వచ్చిన సమాచారంలో దిగిన తిరుబొల్లుగారు గూడ వచ్చి సభలో పాల్గొనిరి.

తిరిగి ఇంధార్మల్ సభ మేయరుగారి దగ్గిరలో జరిగినపుడు రెండోసారి వోట్లు గైకొనగా రా. కృ. పిళ్ళెకు 30, కోదండరాము మదలికి 17, టి. సుందరరావుగారికి 16 వచ్చినందున ఆఖరువారు తొలగింపబడిరి.

మూడోసారి వోటింగులో ఎం. రాధాకృష్ణపిళ్లెకు 37 కోదండరాము మదల్యారుకి 26 వచ్చినవి.

7 గం. కార్పొరేషను సాధారణ సభ జరిగినపుడు ఎం. రాధాకృష్ణ పిళ్లెగారు వోటీలేకుండ ఎన్నుకొనబడిరి. కె. వెంకటస్వామి నాయుడుగారు పిళ్లెగారి పేరును మేయరు ఎన్నికకు ప్రతిపాదించిరి. పలువురు బలపరచిరి.

మేయరు నియంతుల్లాగారు పిళ్ళెగారిని అభినందించుచు, వారు అదృష్టమైన విజయం పొందిరనియు, శాంతస్వభావులనిరాడ: బరులనగువారికి యీ ఉద్యోగమున జయము కలుగుగాక యని చెప్పి, తమెడలోని పతకముల గొలుసును వారి మెడలో వేసి అధ్యక్షపీఠమొసంగిరి పలువురు ప్రేక్షకులు పిళ్లెగారికి పూలమాలలు వేసిరి. పిళ్లెగారు పూలదండలలో మునిగిపోయిరి. భాష్యంచెట్టిగారి కుమార్తె మేయరుకి ఖద్దరుమూల వేసెను. టి. చంగల్వరాయను గారొక ఖద్దరు టోపీని మేయరు తలపై నుంచగా దీర్ఘహర్షధ్వనులు చెలరేగెను

సత్యమూర్తిగారి తరువాత తిరిగి నాలుగేళ్లకు మేయరపీఠము కాంగ్రెసు అభ్యర్థికివచ్చెను. పిళ్లెగారికి 32 సం॥లు న్యాయవాదవృత్తి. పచ్చయప్పకాలేజీలో ఇంటరు పొందిరి. ప్రస్తుతం పచ్చయప్ప ట్రస్టుబోర్డు అధ్యక్షులుగ నున్నారు.

క్రొత్త మేయరు డిప్యూటీ మేయరు ఎన్నికను జరిపిరి. దీనికి ఇద్దరు అభ్యర్థులున్నందున గంటసేపు జగెను.

యస్. దేవశిఖామణిపిళ్లె, సి. వి పాండ్యను, టి. జి. లక్ష్మణస్వామి మదల్యారు, సి. సుబ్రహ్మణ్యంచెట్టిగార్ల పేర్లు ప్రతిపాదించబడెను. మొదటి వోటింగులో పాండ్యనుగారికి 6 వచ్చినందున తొలగింపబడిరి. రెండోవోటింగులో సి. సుబ్రహ్మణ్యంచెట్టిగారికి 12 వచ్చినందున తొలగింపబడిరి. మూడోసారి వోటింగులో దేవశిఖామణిగారికి 23 టి. జి. ల. మదల్యారికి 21 వచ్చినందున మొదటివారు ఎన్నుకొనబడినట్లు ప్రకటించబడెను. భాష్యంచెట్టిగారు ఖద్దరుమాలవేసి క్రొత్త డిప్టీ మేయరుని అభినందించి తమస్థానం మొసంగిరి. మేయరను గూడ అభినందించి చుచు స్పష్టంగా ఉపన్యసించిరి.

అబ్దుల్ హమీదుఖానుగారు మేయరుని అభినందించుచు, సర్ ముత్తయ్యచెట్టిగారి తరువాత యింత పిన్నవయస్సులో మేయరైన అదృష్టం పిళ్లెగారికే లభించెనని యు, సంఘంలో ఏకీభావం కన్పరచి, ఉద్యోగవాంఛా తాపత్రయం తగ్గించాలని ఏర్పడిన కన్వెంషను ఏర్పాటు యిటీవల చెడగొట్టబడినదనియు, ఆనిబంధనలు మార్చాలనియు తెలిపిరి. డిప్టీ మేయరుకి ఏమీ అధికారాలు లేవు, యెక్కువ అధికారాలిస్తూ చట్టం సవరించాలని.

గోపతి నారాయణస్వామిచెట్టిగారు మేయరుని అభినందించుచు, యూరోపియను సభ్యులు బ్రాహ్మణేతర సంఘంవారు అభ్యర్థిని నియమించకముందే ఒక అభ్యర్థిని అభిమానించి, సంఘంగారు ఏకగ్రీవంగా అభ్యర్థిని యున్నట్టుండేటే తా మాతని బలపరుస్తామనడం న్యాయంకాదనియు, సోమవారం పిళ్ళెగారికి యెక్కువ వోటు బ్రాహ్మణేతర సంఘసభ్యుల సభలో వచ్చినపుడు అక్కడవారు పోటీచేయ బోవలెందరనియు, నిరుడు మున్సిపలు కన్వెంషనకి భిన్నంగా ప్రవర్తించినట్లే నేడు బ్రాహ్మణేతర సంఘంవారు ప్రవర్తించరనియు చెప్పిరి.

ఎరువుల ఉత్పత్తి

ఉత్పత్తినిగూర్చి చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 21: భారత ప్రభుత్వం నియమించిన ఆహ్వాన సంఘమూ, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులూ సమావేశమైన సభలో సాంకేతిక నిపుణుల సంఘంవారు సిద్ధపరచిన నివేదికను గురించి చర్చించారు. రసాయనాలతో ఎరువులు ఉత్పత్తి చేసే విషయమై సలహా చెప్పవలసినదిగా ఈ నిపుణులు నియమించబడిరి. భారతీయ ప్రకృతి శాస్త్రజ్ఞులు, పారిశ్రామికులు, సంస్థానాల ప్రతినిధులు ఆహ్వాన సంఘ సభ్యులుగా నియమించబడిరి. చాలా రాష్ట్రాల అభివృద్ధి శాఖ అధికారులున్నూ వచ్చిరి. వైస్రాయి మెంబరగు సర్ రామస్వామిముదలియారు గారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షుని ప్రసంగం

యుద్ధకాలంలో ఆహారపరిస్థితి బాగుపరచే నిమిత్తం సాలీనా 350 వేలటన్నుల చొప్పున వెంటనే రసాయనముల ఎరువులు తయారుచేయటం అవశ్యకమని ప్రభుత్వం వారు నిర్ణయించారు. ఆ కార్యక్రమాన్ని పురస్కరించుకొనే ఈ చర్చలు జరగాలి. అయితే ఇంకా అభివృద్ధి పరచే సంగతి ఆలోచించరాదని కాదు. ప్రభుత్వమే చెయ్యనీ, వ్యక్తులే చేయనీ పారిశ్రామికాభివృద్ధికి కలపెట్టే ప్రణాళికలో భాగంగా ఇంకా అభివృద్ధి విషయం విచారించవచ్చునని అధ్యక్షుడు ప్రస్తావించెను.

చర్చలు

వెంటనే ఇందు నిమిత్తం కర్మాగారం ఒకటి నిర్మించవలెననే సంకల్పం సభవారికి గట్టిగా ఉందని చర్చలలో తేలింది కాని ఎక్కడ కర్మాగారం నెలకొల్పాలనేది వివాదగ్రస్తమైంది కొందరు సంయుక్త రాష్ట్రాల్లోవద్దు వీరోజులో పెట్టమన్నారు. రెండు కర్మాగారాలు పెట్టాలనే కనుక ప్రభుత్వంవారు నిర్ణయిస్తే ఒకటి ఉత్తరాదికి ఒకటి దక్షిణాదికీ కట్టాలనీ అభిప్రాయపడిరి. వెంటనే అమ్మోనియాసల్ఫేటు ఉత్పత్తి చేయటం అవసరమని అంగీకరిస్తూ ఉపయోగించటానికి వీలుగా అమ్మోనియం నైట్రేటు ఉత్పత్తి చేయటానికి పరిశోధనలు కొనసాగించాలన్నారు. అమ్మోనియం సల్ఫేటు సమయంలో నిపుణసంఘంవారు తెలిపిన పర్యేజపి క్రమంగా బొగ్గు తక్కువ రకపుది వినియోగించేమార్గం అన్వేషించాలనీ తలచిరి. కర్మాగారం ఏది పెట్టినప్పటికీ ప్రభుత్వమే పెట్టి పరిపాలించాలని కన్పట్టుమెంబరుచేసిన ప్రకటనకు సభికులు హర్షించారు. సంస్థానాలనుంచీ రాష్ట్రాలనుంచీ వచ్చిన ప్రతినిధులతో ఇంకా ఈ విషయమై నేడు చర్చలు జరగును.

ఫ్రెంచిజాతి పునరుత్థాన మార్గాన ఉంది

డిగాల్ రేడియో ప్రసంగం

పారిస్, నవంబర్ 20: ఫ్రెంచి జాతి పునరుత్థాన మార్గం సర్వంగా స్థిరంగా మెట్టబడి ఉందని నిన్నరాత్రి జనరల్ డిగాల్ ఫ్రెంచి ప్రజలకు రేడియో ప్రసంగంలో తెలిపాడు. బ్రోగ్ ఉత్పత్తి హెచ్చింది. చాలా వంతెనలు కట్టారు. ఫ్రెంచి కౌలువలు, జలదారులు పరిశీలిస్తున్నవి. క్రమంగా రేవులు బాగుపడుతున్నవి. త్రిమే దిగుమతులు తెప్పించాలనుకుంటున్నారు. పెద్దదైన ఫ్రెంచి రాజ్యం ఏర్పడిందని డిగాల్ చెప్పాడు.

కె. వెంకటస్వామి నాయుడుగారు మేయరు తమ పార్టీవారే అయినా పార్టీ పక్షపాతములు లేకుండా న్యాయంగా ప్రవర్తించాలని కోరిరి. యూరోపియను సభ్యుల చర్యను ఖండించిరి.

టి. సుందరరావు నాయుడు, కోదండరాము మదల్యారు, చక్రయ్యచెట్టి, గద్దె రంగయ్యనాయుడు, శివరాజు మున్నగు వారందరు అభినందించినపిమ్మట కమిషనరు పిళ్ళాయిగారు యుక్తులగు మేయరు డిప్టీ మేయరుల ఎడి నగరమెంతో ఆశించుచున్నదని యీ ఎన్నికలవలన తెలియుచున్నదనిరి.

మేయరు తాను లా కాలేజీలో కలిసి చదువుకున్నామని డిప్టీ మేయరు తెలిపెను.

మేయరు జవాబు

రాధాకృష్ణ పిళ్ళెగారు సభ్యులందరికి కృతజ్ఞతలర్పించుచు తమ ఎన్నిక జరుపబడియున్న తమ యాదరములకునకు కీర్తి తెచ్చుచున్నదనిరి. కాంగ్రెసు పార్టీలో యిదివరకు తమవలెనే యీ స్థానములంకరించిన ఘనులవలె నిష్పాక్షికంగా నుందునని. బ్రిటిషువారి విభజించి పాలించే పద్ధతినే యీ సభలో యూరోపియను లనుసరించి విఫలులయిరి.

ప్రజలందరును సంతృప్తి పరచుటే కార్యాచరణమని. అందరు తమనట్లు భావించాలనుకొనుట తప్పు. తనకే లెక్కువ చేసి, న్యాయం చేయకూడదని ప్రాథమిక విద్యనెక్కువచేసి, నగరాన్ని అందంగా మార్చి పర్యాటకులకు కోర్కెను తీర్చాలనిరి. పాలకొరత తగ్గించాలనియు, గృహాభర్తలు తగ్గించాలనియు ఇట్లాంటి అనేక సంకల్పాలున్నాయి, అవన్నీ నెరవేర్చుటకు సభ్యులందరునతోడ్పడాలనియు కోరిరి.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 23:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రొత్తరకం మెషినొవప్పు డిలీ ఆఫీసు వెల 62-6-0 63-0-0 వేరు సెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కురకం పాకులేదు ఎక్సుపెల్లర్ పేల్సు టాక్సుతో సహా 161-0-0 పెంకాయ నూనె 38 పౌను గల దబ్బా 1 కి 19-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెంగోరకం కారడావేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 175-0-0

దక్కెర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 45-10-0 పెట్లాలంగాడు తులం 66-0-0. పీనువెండి తులము 100 కి (రెడి) 122-0-0 తులం వెండి 1 కి 1-4-0.

పేల్సుటాక్సు, ప్రత్యేకం

లండన్ వెండి మార్కెటు

లండన్, నవంబరు 22: -

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	23½	23½
వాయిదా	23½	23½

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు

హాజరు	పా. 8-8-0	పా. 8-8-0

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, నవంబరు 22:—

	నిన్నటిధర	నేటి ధర
వేరుసెనగలు కొకొమాండంట్ పన్ను — ఇండియా చూపుతోస్తా నవరు టన్ను 1 కి నామకరం	పా. 30-7-6	పా. 30-7-6
డిటో పశ్చిమకోస్తా నవరు టన్ను 1 కి నామకరం	పా. 30-7-6	పా. 30-7-6

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, నవంబరు 22

న్యూయార్కు దూది: డిశెంబరు 21.65 21.65 జనవరి 21.63 / 21.63 మార్చి 21.70 / 21.70 మే 21.72 / 21.72 జూలై 21.54 / 21.54 అక్టోబరు 20.84 / 20 86 డిసంబరు 20.74 / 20.79 జనవరి 20.69 / 20.69 మార్చి 20.65 / 20.70.

మిడ్లింగ్ హాజరు	22.13
డిశెంబరు (గరిష్ఠధర)	21.68
(కనిష్ఠధర)	21.53

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ముగింపు వెల	21.65

నవంబరు 23: బొంబాయి ధరలు:

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా దూది మార్చి	416-8	416-4-0
.. మే	—	419-8
వెండి హాజరు	119 12	120 0
..నెలిమ్మెంటుబటువాడా	118-14	119-0
బంగారు హాజరు	64-7	64-14
..నెలిమ్మెంటుబటువాడా	64-6	64-8
నవరసు	45-8	45-8

మదరాసు రేడియో

నవంబరు 25 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 పి. విశ్వనాథరావు (మురళి) మ॥ 2-10 ఆర్. గజలక్ష్మి సా॥ 5-30; 7-15 వి. సోమసుందరం, రా॥ 8-0 చిత్తూరు సుబ్రహ్మణ్యంపిళ్ళ.

మదరాసు 2. (60-98 మీటర్లు) ఉ॥7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-50 గీతావళి 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; వి. రాజారామ అయ్యరు (ఫిడేలు) 6-0 మన్నారు డి. కే. సూర్యాబాయి రా॥ 8-0 మదరాసులోవలె. రా॥ 10-0 రికార్డులు.

నేటిప్రారంభం వెల	21.62
నిన్న ..	21.66
నిన్న ..	21 77

ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన నాటకములు ఆ యా గ్రంథకర్తలవల్లను, ఆ యా హక్కుదార్లవల్లను లేక ప్రతినిధులు మొదలగు కాపీరైటు సర్వహక్కులతోను మేము పొందియున్నాము. కావున మా లిఖితపూర్వకమైన పర్మిషన్ లేనిదే, యేనటీనటులుగాని, యేనాటకసంఘములుగాని యేకంట్రాక్టర్లుగాని, ప్రదర్శింపజేయుచుండు నాటకశాలవారు హాలు యివ్వకూడదు. మరియు టికెట్ సీట్ల అమ్మివేయుట, చేయించుట, గ్రామఫోను రికార్డింగు చేయుట, చేయించుట, భాషాంతరీకరణము చేయుట, చేయించుట, ఇందలి పదములుగాని, భావములుగాని, కొంతగాని అంతగాని మార్చి ఉపయోగించుకొనకూడదు. ప్రదర్శనము నందు యితరప్రజ్ఞ పద్యములుగాని, వచనభాగములుగాని చేర్చరాదు. ఇందలి పాటలుగాని, పద్యములుగాని, వేరువిధముగా ఉపయోగించి అమ్ము చేయించి విక్రయింపకూడదు. పై నిబంధనలకు భిన్నముగా యెవరు యేవిధమైన నష్టమును మాకు కలిగించినను, అట్టివారు మేము తెచ్చే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

స్టేజినాటకముల వివరము	గ్రంథకర్త పేరు
1 సావిత్రి - శ్రీరాముల సచ్చిదానందశాస్త్రిగారు	
2 వరవిక్రయము-శ్రీ కాళ్ళకూరి నారాయణరావు	
3 కన్యాశుల్కము-శ్రీ గురజాడ అప్పారావు	
4 కనకతార - శ్రీ దండాల శేషదాసు	
5 సతీతులసి-(తులసీదేవి) శ్రీ ముత్తనేని వెంకట చెన్నకేశవులు	
6 కాంతామతి- శ్రీ గూడూరి కోటేశ్వరరావు	
7 రోషనార - శ్రీ కొప్పరపు సుబ్బారావు	
8 పారంగధర-శ్రీ విష్టుభట్ల సుబ్రహ్మణ్యము	
9 పద్మవ్యూహము-శ్రీ కాళ్ళకూరి నారాయణరావు	
10 చిత్రాభ్యుదయము	డిటో
11 ఓస్లీడాటర్-కోటపల్లి వేంకటరమణరావుగారు	
12 భాగ్యరేఖ	డిటో
13 గర్భవతి	డిటో
14 ట్లాన్‌మేట్సు	డిటో
15 పెట్టమారిమగడు	డిటో
16 బలేపెళ్ళిళ్ళు	డిటో
17 గరల్‌వైఫ్	డిటో
18 పురానారాడి - జి॥ పోలమూర్తిగారు	
19 మేనరికం - పోతరాజు రామవరావుగారు	
20 డాక్టర్	డిటో

ఇట్లు, కాపీరైటు హక్కుదారులు,

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్కు డిపో, రాజమండ్రి.

ఆ దగ్గు నివారించుకొనుము

ఏమాత్రం దగ్గు గోచరించినా దాన్ని ఆపుకోగూడదు. ఆదగ్గు, రొమ్ముపడిశమువల్లగాని, తీయవల్లగాని, గొంతు నొప్పివల్లగాని, యేకారణంచేత కలిగినప్పటికీ, దాన్ని నిరపాయంగాను, శీఘ్రంగాను, కష్టం లేకుండానున్ను నివారించుటకు వాడవలసినది

టసనాల్

TUSSANOL COUGH SYRUP

MARTIN & HARRIS, LTD.

T4

లోకప్రసిద్ధి పొందిన

పి. వి. రాజన్ అండ్ కంపెనివారి

శ్రేష్ఠమైన మదరాసు నస్యం

R. S. సుగంధ ముక్కుపొడి.

అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుడు.

తయారుచేసేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని,

ఆర్కోణం Arkonam, N. A. Dt

P.V.RAJAN & Co. BEST MADRAS SNUFF

సేషనల్ సేవింగ్స్ సర్టిఫికేటు

ఆత్మశోధ

"

- మీ అదాయము అత్యంత శీఘ్రంగా జాగ్రత్తపడుతాను.
- 12 సంవత్సరాలలో నేను 10 రూపాయలనుంచి 15 రూపాయలవరకు పెరుగుతాను.
- నామీదవచ్చే వడ్డీకి ఇన్‌కమ్‌టాక్సు వెయ్యడానికి వీలులేదు.
- గవర్నమెంటు నియమించిన అవరయిజ్డు ఏజంటుల వద్దగాని, సేవింగ్స్ బ్యూరోవద్దగాని, పోస్టాఫీసులో గాని మీరు నన్ను కొనుక్కోవచ్చు.
- నా అన్న గారుంటున్న 50 రూ., 100 రూ., 500 రూ., 1000 రూ. ల సర్టిఫికేట్లనుకూడా మీరు కొనుక్కోవచ్చు వాళ్లకూడా నాలాంత వేగంగానే పడుగెత్తగలరు—అంటే 12 సంవత్సరాలలో 50 పెర్సెంటు పెరగడం.
- 10 రూపాయలకంటె తక్కువడబ్బునకు కావాలన్నవారికి నేను మీకు లభ్యంకాగలను. అంటే రూపాయి. అర్థరూపాయి. 4 అణాలు అరిదులోవున్న సేవింగ్స్ స్టాంప్సుకొని క్రమంగా 10 రూ. చేసి నన్ను పొందవచ్చు.
- 3 సంవత్సరాల తరువాత నన్ను యెప్పుడయినా డబ్బు రూపంలోకి మార్చుకోగలరు—మీ మూలధనమును. దానిపై నేను మీకు సంపాదించియిచ్చే వడ్డీని మీరు తిరిగి పొందగలరు....

—కొనినన్ను ఆవిధంగావుండనిస్తే మీకేలాభం!"

బాటిని ప్రభుత్వం నియమించిన అధికారయిజ్డు ఏజంటులవద్దగాని, సేవింగ్స్‌బ్యూరోలలో గాని, పోస్టాఫీసులలో గాని కొనుక్కోండి.

TG AAA 1235

వీరాదివంకెన్నడు వాడని
మనోజ్ఞమైన సబ్బు

కేరళ వేప సబ్బు

కేరళ సోప్ యిన్స్టిట్యూట్,
కాలికట్.

Asoka FOUNTAIN PEN INK
అశోక పౌంటన్ పెన్ ఇంకి
రత్నా టాయ్‌లెట్ వర్క్స్
3.తేను ముదలి వీధి, G.T. మదరాసు.

వారక్కడ ఉన్నారు

సైనిక నాయకుడు

ఫిరంగి శత్రు కాల్బలమ్యు తన సైనికులు అచంచలంగా వుండేటందుకు సైనిక నాయకునికి నిజమైన పరీక్ష 7 వ రాజపుట్ సైన్యానికి రెండవ సుబేదార్ మల్తాన్‌సింగు బర్మాలో శత్రువులపై రెండుదాడులలో అద్భుత నాయకత్వం ప్రదర్శించాడు. మొదటిదాడిలో ఆ సైనిక నాయకుడు గాయపడగా మల్తాన్‌సింగు ధైర్యసాహసాలతో అతనిని సురక్షిత స్థానానికి చేర్చాడు. తరువాత తాను నాయకత్వం వహించి తన సైనికులను తిరిగి కట్టుబట్టి చేశాడు. రెండవ బ్రిటిష్ సైన్యోద్యోగి గాయపడగా, మళ్లీ నాయకత్వం వహించి, శత్రుకాల్బల మధ్య ఒక చోట నుంచి ఇంకొకచోటికు వెళ్లుచూ సైనికులకు ధైర్యం కలిగిస్తూ వచ్చాడు. తత్ఫలితముగా కొత్త సైకదళంతో మరికొంత పురోగమనం చేశాడు.

ఇతడు రోహతక్ జిల్లా ఖరక్ ఖుర్ద్‌లోని హిందూరాజపుత్రుడు. తమ ఐ. ఓ. ఎమ్. పతకం పొందినందుకు కీర్తి తెచ్చాడు.

ఇటువంటివారితో కలిసి సైన్యంలో పనిచెయ్యడానికి, భారతసైన్యంలో చేరడానికి మీ రిక్రూటింగు ఆఫీసరును కలుసుకోండి. 17

సుగుణ, ప్రతిభాసంపత్తిని మెచ్చుకునే వ్యక్తి

జయంతి కుమారస్వామి

ఇతనిది తెట్టేడ, తన్ను తాను ధన్యుడు అనుకోవడం సుభాషితం. తెనుగు జాతి అంతకూ యీ సుభాషితం అనువర్తిస్తూనే ఉంది మనం అయినదానికీ, కానిదానికీ యిరవై ఆడిపోసుకుంటాన్నాము; మన చాతగాని తనానికి మన్నీ నాలుగు అనేసుకుంటున్నాము. డాక్టర్ పట్టాభి సీతారామయ్య గారివంటి ఆస్వయ భువులు దీనికి అతీతులై గొప్పవాళ్లయినవారు పైగా పట్టాభి గారు వైసుభాషితానికి ప్రతికూలత మచిషి. ఆయన ఆలాయిదాగా ఏ విషయాన్నీ లుప్తాకరించడు. సుగుణం ఎక్కడున్నాసరే దాన్ని మనసారా ఆదరిస్తాడు ప్రతిభాసంపత్తి ఎక్కడున్నాసరే దాన్ని గౌరవిస్తాడుగాని, కించపరచడు, దానిని ఇతరుల గొప్పతనాన్నే కొడు, తన గొప్పదనాన్నిగూడా ఆయన దానిని. భీష్ముడు చుచుని మార్పోరు గనక ప్రసగ సందర్భాలలో అనేక విషయాలతోపాటు తన విషయంపస్తే ఆదీ చెప్పేస్తాడు ఇలాంటి పట్టుల్లోనే ఆ పలిలివాళ్లు తమ చాతకానితనానికి రంగులు పూసుకోవలసివచ్చి నానాబాధాపడేది. ఆయనకావాలని ఎదరవాణ్ణి నొప్పించకు అమితమైన ప్రతిభాశాలిగ ఆయనకు ఇష్టుడి 'ఫిక్ పాయింట్స్' ఇష్టేలేపోతే, అనేకసంగతులు మాట్లాడేస్తాడు యిపీ వస్తే రావచ్చును. నొప్పికొద్దీ, ఈ బ్రాహ్మడు కావాలని తమపిక్ పాయింట్స్ తెడుతున్నాడనిఅతలివాళ్లు అపోవాపడతారు. కాని ఆయన హృదయం పరాయి వాణ్ణిగిల్లి తానున్నశ్వదామసేకానేశాడు. అదీ కాక నిత్యకృత్యంలోనూ, ప్రతిపనిలోనూ, ఏ విధంగా చెప్పినా కలిసిరాక, నొప్పించిగిలగిలలాడించుతూ చెప్పితేగాని కలిసిరాని వాళ్లతోటీ కలిసిమెలిసి పనిచేయవలసి రావడంవల్ల గూడా ఆయన్ను ఆ ఇది వదిలిపెట్టక పోవచ్చును ఏమయినా, తాను యితరులకు కలిపివిద్దామనీ, వాళ్లూ సుఖపడుతూంటే తాను సంతోషిద్దామనీ ఆయన హృదయవాంఛ అందుకే అవసరమైన సమయాల్లో నల్లపట్టాభిగారు రసహవాయాన్ని చేసి ఊరకుంటారు. అయితే అయినదానికీ కానిదానికీ తాను అడ్డుపడుతూ ఆడుకుంటూ తనకాలాన్నీ సహాయాన్ని వాడకచేసుకోడంగనక ఆయనసహాయం పొందినవాళ్లకూడా అది తెలియనంత గూఢంగా ఉంటుంది

చిన్నతనంనుంచీ కష్టపడి, జాగర్తగా లోకప్రవృత్తి మఖించినవాడు కావటం వల్ల ఆయన నిధినీ నిధానాన్నీ వ్యర్థం చేయడు. ప్రతిదాన్ని పొదుపుచేస్తాడు. ధోతీ చిరిగితే తువ్వాలా, అదీ పనికిరాకపోతే చేతులుతుడుచుకొనే ముక్క, అందుకూ పనికిరాకపోతే పాత్రిళ్లగుడ్డ, అదీ అయాక అలుగ్గుడ్డ అల్లాతయ్యారుచేస్తాడు. అనుయాయులు, గూడా భుక్తికి గుమాస్తాగా, లేకపోతే ఏజెంటుగా జాతీయసేవకు ప్రచారకుడుగా, పనిబడితే వ్యాపార్తగా, చరదగా ఎక్కువ చేస్తే వాడైతే ధోడానాయకుడుగా వాయకుడుగా రకరకాలా తయారుచేస్తాడు. న్యాయ్యమైన కావలసిన పలహారిస్తాడు. వాళ్లు గూడా జీవితరంగంలో రాటుతేలి ప్రయోజకులు కావాలని అపేక్షపడతాడు. ఆశ్రయించినవాడికి ఎంతైనా సహాయంచేస్తాడు చిత్రను మరిస్తాడు. జరగుతూన్న పనినివివరించి వ్యాఖ్యాన్నిస్తాడు దూరదృష్టి భవిష్యాన్ని అంచనాకట్టి నిస్ప తేల్చుతాడు. గమ్యం వెతుక్కోమంటాడు సాధనయిదీఅంటాడు. 'దైవం నిహత్య కురు పౌరుషమాత్మశక్త్యా' అంటాడు. అమిరిఉన్న సాధనసంపత్తిని పునాదిగా చేసి, లక్ష్యసిద్ధి అంచెలు అంచెలుగా మెట్లుమెట్లుగా మార్గాన్ని సుగమంచేసి చూపుతాడు. ఉత్సాహాన్ని ఉజ్జీవింపచేస్తాడు. ఇన్నీచేసినా వాళ్లు దారిలో తనకే ఎదురుతిరిగి అకార్యకరణాలుచేస్తే భూదేవిపున్నంత ఓర్పుతో ఓర్చి వైదొలగుతాడు.

చదువుకుంటూన్న రోజుల్లోనే "నేను గూడా చదువు పూర్తి అయిన తరువాత సర్వెంట్స్ ఆఫ్ ఇండియా వాళ్ల లాగున మన ఆంధ్రదేశంలో పనిచేయాలోయి" అని ముచ్చటపడ్డాడు. ఆలోచించుకున్నాడు. నిర్ణయించుకున్నాడు. అనుకున్న పని కావడానికి ఉన్న అడ్డంకుల్ని తొలిగించుకుంటూనే-ప్రాక్టీసు చేశాడు. డాక్టరుగా రాణించాడు. నేషనల్ కాలేజీ, కృష్ణాపత్రిక, కృష్ణాజిల్లాసంఘం, కృష్ణాజిల్లాసభ మొదలయిన వ్యాపకాల్లో మణిగినాడు. ప్రతివిషయాన్నీ ఇంతా అని కొలిచి నిగ్గుతేల్చాడు. అనేకవిషయాలమీద ఆయనే ప్రామాణికుడు. ఆయనే అధికారి అనే భారతగౌరవాన్ని పొందాడు. 'జన్మభూమి' పత్రిక స్థాపించాడు. రాష్ట్రీయ నాయకుడుగా రాణించటంతో ఆగిపోలేదు రాష్ట్రీయ నాయకత్వాన్ని ఏనాడో అధిగమించాడు దేశంలోనూ భారత నేపథ్యరంగంలో పూర్తిగా మణిగాడు. ధీవరధురంధరుడుగా పేరు మ్రోగాడు. స్వదేశసంస్థానాలపట్ల యీయిన చేసిన సేవ నిష్ఫలమైంది. ఆంధ్రశిద్దరు ఇంత శోభాయమానమై భారతప్రతిష్ఠనం పటానికి కట్టాభిగారే కారకులు అంటే కొత్తగా ఎవరికీ తోచదు. ఆయన ఏపని చేపట్టినా అంతు చూచి గాని, దాన్నిశిఖరాంచలా మీదకి తీసుకుపోకుండా నిద్రపోని మనదేశంలో దేశనాయకుడుగా రాణించడం అంటే కత్తిమీద సాముచేస్తూ జీవించడంలాంటిది రాజులూ, విద్యారణ్యులూ మంత్రాలు గం నడపినదేశం కావట మేమో మరి విశేషం. మనం మనవాయకుల మనతోపాటు సంసారులై కష్ట సుఖాలు అనుభవించటాన్ని సహిందం. దేశనాయకుడు అనగానే అనవరతజనధ్యాత్మిక భావాల్ని అంటగట్ట చూస్తాం మనకళ్లకు ఏ మాత్రం రుచించకపోయినా ప్రతిఘటిస్తాం ఏడతాం. మన మేచేస్తున్నామో మనకే తెలీకుండా గగ్గోలుచేసి గాని ఊరకోం. మన నాయకుడు పూర్ణపురుషుడు కావాలనీ కాదు మనదృష్టి మనదృష్టి ఏమిటో మనకే తెలియదు ఏకో హిమాలయాల్లో ముక్కు మూసుకుని తపస్సుచేయాలని ఉంటుందికాబోలు మనకు. తెనుగువాళ్లు సహనబుద్ధికి మరీ ప్రసిద్ధికెక్కినవారు. ఇలాంటి పరిస్థితుల్లో, ధూళిధూసరితమైనపాడుదేవాలయంలాంటి ఆ బందరులోనే పూర్ణపట్టాభిగారు స్వీయ నాయకత్వాన్ని మించటంతోనే ఆగక, భారతి నాయకుల్లో ఒక అచ్ఛాడీ అనిపించుకుని గూడా చాలా ఏళ్లయిపోయింది. కాంగ్రెసు సహవాదాలల్లో కార్యనిర్వాహకుల్లో ఉజ్వలనీలమణిగా చాలా ఏళ్లనుంచీ ప్రకాశిస్తున్నారు. భారతి జాతికి 'మకుటం లేని మాంధాత' గా రాణించే కాంగ్రెసు సభాపతి గద్దెపట్టాభిగారు ఇంకా అధిష్ఠించనే లేదు, తెనుగుదేశంలో పుట్టటమే కారణం!

తెనుగువాళ్లకు, తమస ఏది కావాలో ఓపట్టానగానీ తెలియదు. చెప్పినా వినరు. తెలిసినా వేషాంతులై చూస్తూ ఊరకుంటారు. యాదృచ్ఛికంగా వచ్చిపడితే గాని దేన్నీ అగీకరించరు. ప్రవాహవేగంలో పడి ప్రయోజకులు కావటమేగాని, గమ్యం నిర్ణయించుకుని, ప్లానువేసుకుని, ఆ శద్ధతి కఠోర దీక్షాప్రతులై నడిచి, లక్ష్యసిద్ధిని పొందడం తెనుగుజాతికి యికా అలవడనివిద్య

ఏ దేశం వాడికయినా తన దేశాన్ని ప్రేమించటం, ఆదేశానికి సేవచేయడం గౌరవప్రదం అవుతుంది. ఆ నాయకుడు తనదేశం రాజధానిలో అందర్నీ చకితులనుచేస్తాడు. దేశదేశాల్లో వాడి ప్రతిభ నగారా మోగిస్తుంది. భారతదేశపరిస్థితులు మాత్రం తెల్లకింగులు. ఇక్కడ ప్రజానాయకుడు అంటే- ఇలా వాకిలీ పట్టకుండా తిరగడం. పోలీసుల నిఘాలో కాలుగవడం, తనజీవితాన్ని జైళ్లపాలు ధారపోసుకోడమూనూ. ఏ విషయానైనా ఆలోచించి పరిష్కరించే మేధావి, ఏ అవసరానికైనా కావలసినదానికన్న బారెడు పెరిగిఉండే ప్రతిభాశాలి, ఎంతటి గహనమైన విషయానైనా ద్రాక్షాపాకంలో తెలివిడిచేసే వ్యాఖ్యాత, ఉత్సవసత్కార్యక్రమాలలో ప్రతిఘటనా ఇధకాన్ని సూచించినవాడని ఖ్యాతిగాంచిన ధీవరధురంధరుడు తన 64 వ ఏట, దేశద్రోహం జైల్లోపడిఉన్నాడు.

తమమీదనే తమస అభిమానంలేని జాతి మరి మనది. మనవాయకుణ్ణి ఏమి మర్దన్తు చేస్తుంది? నిరుత్సాహపరచి, కుంగదీసి, ఇతి కర్తవ్యతా విచారంలో పడవేసి, అడుగు తెల్లపోయి చూస్తూంటేగాని మనకు తోచదు. ఓవేళ మనవాడు ఇన్నింటికీ తట్టుపని ముందుకుపోతే, ఓడిపోవాలని త్రికరణశుద్ధిగా మనం కోరుకోగలము మనవాడు ఓడిపోయినప్పుడుగాని మనంతో పించం. ఇలాంటి తెనుగుజాతిలో పుట్టిన మరి పట్టాభిగారు. అరవయినాల్గు ఏళ్లు నిండి, యీనాడు ఆయన కారాగారంలోనే పడివుండి, తన పట్టినరోజు ఆనందాన్ని అనుభవిస్తున్నారు అనుకుంటూంటే మనస్సు వికలమై పోతున్నది.

బెజవాడలో కట్టెలకరువు- రేషనింగ్

నవంబరు 21: ఈ పట్టణములో కట్టెలకరువు రెండు మాసాలనుంచీ మహాతీవ్రము అయిపోయింది. ఇంతవరకూ ప్రభుత్వమువారు ఈ విషయములో ఏ సదుపాయమూ చేయలేదు. మున్సిపాలిటీవారయినా శ్రద్ధ తీసుకోలేదు. రెవెన్యూవారు కట్టెలను కూడా రేషనింగ్ పెట్టవలెనని ఆలోచిస్తూ ఉన్నట్లూ - అందుకుగా ఒక తహశీలుదారును ప్రత్యేకము నియమించినట్లూ తెలుస్తూఉంది.

వీరు ఈ పనిని అంతా విచారించి రేషనింగ్ అమలులోకి తీసుకొని వచ్చేసరికి కనీసము మూడునెలలు అయినా పట్టవచ్చును. కాబట్టి రేషనింగ్ అమలులోకి వచ్చేలోపల ప్రజలకు ఇబ్బంది కలగని పద్ధతి చూడవలెనని ప్రజాభిప్రాయము.

ఇక బొగ్గులు అనేపదార్థమే బెజవాడలో ఎక్కడా కనబడడములేదు.

గాంధి సిద్ధాంతం సామ్యవాదసిద్ధాంతం

దేశములోని ప్రజకందరికి సమానావకాశములను కలిగించవలెనని సామ్యవాదులు కోరుచెడల దేశమునందు ప్రజలకు ఉపయుక్తములగు కార్యములు నెరవేరుటకు అందరికిని తరముగా లభించుచుండునట్టి కాలమును అవకాశమును అందరునుగూడ సమపయోగించుచునే యుండవలెనని గాంధి సిద్ధాంతము బోధించుచునే యున్నది. దేశమునందెవరో కొద్దిమంది చాల ధనవంతులుగా నుండు పద్ధతి నిర్మూలించుటకు హెచ్చు పన్నులు మున్నగు దౌర్జన్య పద్ధతుల నవలంబించవలెనని సామ్యవాదులు కోరుచెడల భారతదేశములో యాదికాలముకండియును ధనికులకంటె దరిద్రులు, సంపన్నులకంటె విద్యాధికులు మిక్కిలి హెచ్చుగా గౌరవింపబడుచున్నారని గాంధి సిద్ధాంతము బోధించుచున్నది. తమ కోరికలు నెరవేరుటకు ప్రభుత్వమువారు తమకు తోడ్పడవలెనని సామ్యవాదులు కోరుచెడల దేశమునందలి ప్రతిమనుష్యుని యొక్కయు విజ్ఞానమును వృద్ధినొందించి అంతరాత్మకు ప్రబోధమును కలిగించుటవలనే ఫలసిద్ధి కలుగునని గాంధి సిద్ధాంతము తెలుపుచున్నది. సామ్యవాదసిద్ధాంతములు విదేశీయములు గాన వాటి ఫలితములు తాత్కాలికాదంబరము వంటివే గాని సుస్థిరమైనవి కావు. అవి చాల ప్రమాదకరములు గూడనైయున్నవి. గాంధి సిద్ధాంతఫలితములు ప్రబలముగా కనబడక పోయినను ప్రజల ప్రేమాదరములనవి పూర్తిగా బడసి సుస్థిరముగా వేరూని నాటుకొని పోయియున్నవి. సామ్యవాదసిద్ధాంతములకు అధికారమును స్థిరపరచుటకు ఆ సిద్ధాంతమును బోధించెడువారు నియంత (డిక్టేటర్)లుగా నేర్పడవలసి వచ్చుచున్నది. గాంధి సిద్ధాంతము నలవరచుకొనుటవలన నెవరి బలవంతమును లేకుండ దర్బారు గోపాలదాసుదేశాయి, సాంగ్లీ థాకూరు, థాసాదర్బారు, సంయుక్త రాష్ట్రములలో నవయౌవనుడను కలకంఠరు రాజామున్నగు నాగరభ్రీమ. తులు చాలమంది సకల భోగములను పరిత్యజింపట్లిరి. సామ్యవాదులమని లెలిపెడివారిలో చాలమందికి దానిపై స్థిరమగు విశ్వాసములేదు. గాంధి సిద్ధాంతముపై ప్రజలకు స్థిరమగు విశ్వాసముకలదు...

ఢా॥ పట్టాభి.

శాంతిదినముల పనిముట్లు...

పల్లెటూరి కొలిమిలో ఎర్రగా కాలిన లోహము కమ్మరివాని సమ్మెట దెబ్బలతో శీఘ్రముగ రూపము దాల్చుచున్నది.

ఆ సొగసైన లోటాగాని సుత్తితో జేసిన ఆ ఇత్తడి తబుకుగాని భారత దేశపు ప్రశాంతజీవనమున కొక అలంకారమగు నీవృత్తివలన ఏర్పడినవి.

భారతదేశపు కొలుములకు సమ్మెటలను ఇనుము, ఉక్కు పరిశ్రమ చేకూర్చుచున్నది.

మద్రాసు రాజధానికి డిస్ట్రిబ్యూటర్లు :-
మెసర్సు వి. కనకయ్య చెట్టి అండ్ కో.,
105, సైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.
మెసర్సు ఎం. సరఫాలీ అండ్ కో.,
10. శంబుదాస్ వీధి, మద్రాసు.

AGRICO TOOLS
అగ్రికో పనిముట్లు.
తాతాబిరా అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్. (అగ్రికో డిపార్టుమెంటు.) గోబ్మూరివారిచే ప్రకటింపబడినది.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!
మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సేకరములో వాడి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్‌యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారువేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముంచుకవచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని పోకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే.పి. కుమారా కదూప్ ఖరీదు పౌ॥ 1-కి రు4/-లు. ప్యాకింగ్ పోస్టేజీవేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
వైద్యవారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

అజీర్ణము ..... దాని

నెదుర్కొనుటకు సాధనములు

అజీర్ణము - ఇది, ప్రజలలో - అందు ముఖ్యముగా 25-45 సంవత్సరాల మధ్య వయస్సుగల వారికి సర్వసాధారణముగా యేర్పడు యే విధమైన అజీర్తికిని వైద్యశాస్త్రములో పిలువబడుపదము. పాశ్చాత్యవిద్య, వ్యాపార ఫలితముగానున్ను, దైనందిన జీవనమునకు వ్యయింపవలసిన శ్రమ ఫలితముగా నున్ను, జీవనాభ్యాసము చాలవరకు మార్చవలసి వచ్చినది. శరీర నిర్మాణమునకు, దేహబలమునకు అత్యావశ్యకమైన శరీర వ్యాయామము మూలవడినది. చిన్నపిల్లలు మాత్రమే ఆడుకుంటారు. అదిన్నీ సరియైన క్రమశిక్షణలో నిర్వర్తించిగా కాకుండ, ప్రొద్దుపోవుటకు పిల్లలు తమపాటకు గాను ఆడుకుంటారు. కాలేజి విద్యార్థులలో వ్యాయామ మనేది బహుశః 0-5-1%కు మితపరుపబడినది. గుమాస్తాలు, ఉద్యోగులు, లాయర్లు చాలమంది కుర్చీలకు కరుచుకొని పనిచేయటానికి అలవాటై పోయినారు. వేడివేడి ఆహారము-సరిగా వుడికనిదే - చెన్నపట్టణములో కాలుపెట్టుకొని - రోజుకు రెండువార్లు - తిని - గొంతులో మెతుకులు గొంతులో వుండగానే ఆఫీసుకు పరుగెత్తి - అచట బల్లపట్ట మెదడుతో పనిచేస్తుంటారు. సజంగా యిటువంటి జీవిత నియమము - ఆహారం సరిగా జీర్ణం కావడానికి - జీర్ణమై దేహానికి పుష్టి కలగటానికి - చాలవిరుద్ధంగా వుంటుంది.

ఇక ఆహారం విషయంలో పొదుపు అనే పెద్ద సమస్య ఒకటి వున్నది. భారత ప్రజల దారిద్ర్యస్థితి నానాటికి హెచ్చుతూ హృదయ విదారకంగా వున్నది. అసాధారణమైన యుద్ధ పరిస్థితులలో ప్రతి వస్తువుకు పెరిగిన ఘోరమైన ధరల విషయమై ఆటుండనిచ్చి, మామూలురోజులలో యితరచోట్ల గూడ ప్రతి వస్తువులో కలితీ అంతులేకుండా కలుస్తున్నది. పైన తెలిపిన పరిస్థితులన్నీ యేకమై ప్రమాణములోను పరిమాణములోను జీవిత విధానమును కుంటువరచుచున్నవి. అనేక రకములయిన వ్యాధులుత్పన్నమవుతున్నవి ఈ వ్యాధులే రానురాను దేశప్రజలందరి నిర్వీర్యమొనర్చుచున్నవి. పోషణలోపమునకు, బలహీనతకు కారణమైన ఈ అజీర్ణము-దేశమునకు తీరని మృత్యువుగా పరిణమించుచున్నది. బలహీనము - నీరసము - మందబుద్ధి - పాలిపోవుట అంటువ్యాధులకు శీఘ్రముగా లోనగుట - చీటికి మాటికి చిన్నవ్యాధులు - అస్వస్థతలు - యివి అజీర్ణము వల్ల ప్రజలకు కలిగే ఫలితములు.

అజీర్ణమును నిరోధించుటకు, బై-స్లిసరిన్ ఆసిడ్ పెప్సిన్, బై-డయాస్టేస్, బై-అల్యూమినా-వాడుకు. సరైనవి పరిస్థితుల్లో వీటిని వుపయోగించే విధంబాగా తెలిసిన మీ కుటుంబ వైద్యుని సలహాప్రకారం యీ ఆయుధములను ప్రయోగించండి.

B. I./1-G. A.

శ్రీ రామబాణ అస్తమా క్యూర్

అనేక సంవత్సరముల కాసరోగములును, మంచు, వానకాలములలో గలుగు ఉబ్బసము, శ్వాసకాసలు, కఫము గాలిపీల్చుటలో ఏర్పడు కష్టములకు, గొంతు సంబంధించిన అనేక కఫరోగబాధలనుండి బాలురు మొదలు వృద్ధులవరకు పథ్యనిబంధనలు లేక 30 మోతాదుల మందుతో పూర్తిగ విముక్తి పొందగలరుసుమా. 10 మోతాదుల ప్యాకెట్టు 1 కి రూ. 5/- మాత్రమే.

ఆర్. ఎం. ఏ. ముత్తు అండ్ కో,
8, సౌత్ మాసివీధి, మధుర.

24.11.44 Telegram Address:— "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు

నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.
కోరినవారికి స్యాంపులాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,
పరాపు వ్యాపారము,
బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

Ford Trucks
for essential civilian purposes



ప్రొవిన్షియల్ మోటార్ ట్రాన్సుపోర్టు కంట్రోలరుగారినుండి పర్మిటుపొందుటకు అర్హత సంపాదించుకొన్న అవసర వాడుకదారులకు ఫోర్డు ట్రక్కులు యిపుడు లభించుచున్నవి.

ఈ క్రొత్త ఫోర్డుట్రక్కులు, ఫోర్డు నిర్మితమైన మిలిటరీరకము బండ్లమాదిరిగానే, సమానమైన మంచిరకము సామానులతోను, సమానమైన పనితనముతోను, నిర్మింపబడినవి.

ఫోర్డు నిర్మితమైన మిలిటరీబండ్లు ఉత్తర ఆఫ్రికా, సిసిలీ, ఇటలీ, బర్మా, భారతదేశంలోని యుద్ధరంగములందును, రెండవరంగము ప్రారంభమైన తరువాత యూరపులోను, రష్యాలోని హిమమయ రంగములందును, చేసిన గొప్ప పనులు అందరికి తెలిసినవే. అతి కష్టమయమైన శీతోష్ణపరిస్థితులయందును, యితర క్లిష్టసమయములలోను, ఫోర్డుట్రక్కులు తమ సహజమైన శక్తి సామర్థ్యములతో సమ్యకముగా పనిచేసియున్నవి.

సంయుక్త రాజ్యములకొరకు కంపెనీవారిచే నిర్మింపబడిన 50 రకముల యుద్ధపుబండ్లలో కంటె హెచ్చుగా వాడిన ఫోర్డు V-8 యింజనుల పనరే యీ క్రొత్త ఫోర్డుట్రక్కులకు గూడ అమర్చబడినది. ఇండియా సరఫరా విషయములో వాటికై వేచియున్న కష్టపు పనులను, అని సాయుధ సైన్యముల పనులు యెంత శక్తి సామర్థ్యములతోను పోడిమితోను నెరవేర్చినవో, అదేమాదిరి నిర్వర్తింపగలవు.

(స్థానికముగా చేసిన బండితో గాని, లేదా విండ్‌స్క్రీనుతో కేబిలు చేసిగా గాని ఫోర్డు ట్రక్కులు యిండియాలో గవర్నమెంటు పైన్ లోడ్ బాడీతో అమర్చబడిన సప్లయి చేయబడును.)

ఫోర్డు మోటార్ కంపెనీ ఆఫ్ యిండియా, లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మదరాసు

పనిచేయుటకు-చాలకాలం మన్నుటకు-ఆదాచేయుటకు-నిర్మింపబడినవి

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras